


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 363 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల మంగళవారం 1 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 363 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA TUE 1 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఒక్కరి దానం.. వేలమందికి నీడనిచ్చే మహావృక్షం

- విశాఖ జిల్లాలో నారా లోకేశ్ పృటన
- హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆలయాన్ని సందర్శించిన మంత్రి
- హరే కృష్ణ వైకుంఠం కల్చరల్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ
- ప్రేమ గ్రూప్ ఇన్‌స్టిట్యూషన్స్ నూతన కాలేజీ భవనం ప్రారంభం
- జెరియాట్రిక్ అండ్ పాలియేటివ్ కేర్ సెంటర్‌కు ప్రారంభోత్సవం



పెన్ పవర్ డెస్క్:"ఒక వ్యక్తి చేసిన దానం.. నేడు వేల మందికి నీడనిచ్చే మహావృక్షంగా మారింది. సివిల్ సొసైటీ, ప్రభుత్వం, అధికారులు కలిసి పనిచేస్తే ఎలాంటి అద్భుతాలు సృష్టించవచ్చో ఈ ప్రాంగణమే ఒక చక్కటి ఉదాహరణ" అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఇవాళ విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం గంభీరంలో ఆయన పలు సేవా, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హరే కృష్ణ వైకుంఠం కల్చరల్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ప్రేమ గ్రూప్ ఇన్‌స్టిట్యూషన్స్ నూతన కాలేజీ భవనాన్ని, ఏజ్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెరియాట్రిక్ అండ్ పాలియేటివ్ కేర్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సంస్థకు సహకరిస్తున్న ముఖ్య దాతలతో బోర్డ్‌రూమ్ సమావేశంలో పాల్గొన్నారు.

- మిగతా 2లో



## పౌరసేవల్లో డేటా అనలటిక్స్.. పాలనలో కొత్త శకానికి చంద్రబాబు శ్రీకారం

- రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- ప్రజల అభిప్రాయాలు, డేటా ఆధారంగా పౌరసేవలు మెరుగుపరచాలని సీఎం ఆదేశం
- పారిశుధ్యంపై రాజీ లేదని, సంక్షేమ హాస్టళ్లలో నెలకోసారి పేరెంట్స్ మీటింగ్ పెట్టాలని సూచన
- ప్రభుత్వ శాఖల సేవలు, ధ్రువపత్రాల జారీ మొత్తం ఆన్‌లైన్‌లోనే జరగాలని నిర్దేశం
- వెలిగొండ తరహాలో ప్రతి కార్యక్రమంలో ప్రజా భాగస్వామ్యం పెంచాలని పిలుపు
- నిరుపయోగంగా ఉన్న 5.70 లక్షల ఎకరాల భూమిని సద్వినియోగం చేసుకోవాలని ఆదేశాలు

పెన్ పవర్ డెస్క్:ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలు, డేటా అనలటిక్స్‌ను విశ్లేషించడం ద్వారా ప్రభుత్వ శాఖలు అందించే పౌరసేవలను మరింత మెరుగుపరచాలని, అవసరమైన మార్పులు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం అమరావతిలోని

- మిగతా 2లో




## కరవు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర

- వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి కృష్ణా జలాలను విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- పంచెకట్టులో కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు, హారతి.. సాష్టాంగ నమస్కారం
- రాబోయే తరాల కోసం పనిచేస్తా, ఓట్ల కోసం కాదని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి
- ఇక మార్కాపురం టైం మొదలైందని, ఈ ప్రాంతం అన్‌స్టాపబుల్ అని వ్యాఖ్య
- ఉద్యమకారుడు పూలసుబ్బయ్య కుటుంబ సభ్యులను సత్కరించిన చంద్రబాబు

వెలిగొండ బంగారు కొండ అవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. మార్కాపురం జిల్లా దోర్నాల మండలంలో వెలిగొండ ప్రాజెక్టు తొలిదశను జాతికి అంకితం చేసిన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు."మాట ఇచ్చాను.. నిలబెట్టుకున్నాను. పునాది వేశాను.. ప్రాజెక్టును పూర్తి చేశానని సగర్వంగా చెబుతున్నాను. ఇది నా అదృష్టం. 30 ఏళ్ల క్రితం 1996లో ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేశాను. 30 ఏళ్ల తర్వాత మొదటి దశ ప్రారంభించి జాతికి అంకితం చేశాను.

- మిగతా 2లో








## పరిశ్రమలన్నీ 33 శాతం పచ్చదనాన్ని పాటించాలి

పెన్ పవర్ డెస్క్: రాష్ట్ర ఆర్థిక పురోగతికి పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని డిప్యూటీ సీఎం, అటవీ, పర్యావరణశాఖల మంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని పరిశ్రమలన్నీ పర్యావరణ నిబంధనలను తప్పక

- మిగతా 2లో

## రెండ్రోజుల పాటు పులివెందులలో జగన్ పర్యటన

- సెప్టెంబర్ 1, 2 తేదీల్లో వైఎస్ జగన్ పులివెందుల పర్యటన
- వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొననున్న జగన్
- ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద తండ్రికి నివాళులు
- పర్యటనలో భాగంగా ప్రజలకు అందుబాటులో ఉండనున్న మాజీ సీఎం

- మిగతా 2లో





## సింధు జలాలపై తీర్పు..

### కోర్టుకు ఆ పరిధిలేదన్న భారత్

- సింధు జలాల ఒప్పందంపై హేగ్ కోర్టు తీర్పును తిరస్కరించిన భారత్
- ఆ కోర్టుకు తమపై ఎలాంటి అధికారం లేదని స్పష్టం
- కోర్టు ఏర్పాటు చట్టవిరుద్ధమని పేర్కొన్న విదేశాంగ శాఖ
- పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఒప్పందాన్ని నిలిపివేసిన భారత్
- తీర్పుతో తమ ప్రాజెక్టులపై ప్రభావం ఉండదని వెల్లడి

పెన్ పవర్ డెస్క్: సింధు జలాల ఒప్పందంపై ప్రపంచబ్యాంక్ ఏర్పాటు చేసిన మధ్యవర్తిత్వ కోర్టు ఇచ్చిన తీర్పును భారత్ తోసిపుచ్చింది. ఈ న్యాయస్థానం చట్టవిరుద్ధంగా ఏర్పాటైనదిగా పేర్కొంది. సింధు జలాల ఒప్పందం తాత్కాలిక నిలుపుదల కొనసాగుతుందని స్పష్టంచేసింది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం సింధు జలాల ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రపంచ

- మిగతా 2లో


## యూపీలో విషాదం.. బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుళ్లు, 11 మంది మృతి

- యూపీలోని కౌశాంబిలో బాణాసంచా ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం
- 11 మంది మృతి, ఐదుగురికి తీవ్ర గాయాలు
- శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం NDRF, SDRF బృందాల సహాయక చర్యలు
- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50,000 ఎక్స్‌గ్రేషియా
- ఘటనపై సీఎం యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి, బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశం



పెన్ పవర్ డెస్క్:ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబి జిల్లాలో సోమవారం ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ బాణాసంచా ఫ్యాక్టరీలో

- మిగతా 2లో



## రేవంత్ క్యాబినెట్‌లో మంత్రులకు స్వేచ్ఛ లేదా?

### కూనంనేని సంచలన వ్యాఖ్యలు

- మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలన్న కూనంనేని
- స్వేచ్ఛ లేకపోతే ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవని హెచ్చరిక
- సీఎంపై వ్యక్తిగత విమర్శలు సరికాదని కొండా సుస్మితకు సూచన
- రాజకీయాల్లో విధానపరమైన విమర్శలు ఉండాలన్న కూనంనేని
- కోటి ఎకరాల భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని వెల్లడి

- మిగతా 2లో



## విజయ్ ప్రధాని అభ్యర్థిత్వం రగడ.. కాంగ్రెస్, డీఎంకే నేతల ఫైర్

- 2029లో విజయ్ ప్రధాని అభ్యర్థి అంటూ టీవీకే ప్రచారం
- దీనిపై డీఎంకేతో పాటు మిత్రపక్షం కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం
- మా పీఎం అభ్యర్థి రాహుల్ గాంధీనేనని స్పష్టం చేసిన కాంగ్రెస్

- మిగతా 2లో





## ఇరాన్ అధ్యక్షుడితో మోదీ భేటీ..

### యుద్ధం తర్వాత తొలిసారి ముఖాముఖి చర్చలు

- ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో మోదీ భేటీ
- యుద్ధం తర్వాత తొలిసారి ముఖాముఖి సమావేశం
- హర్మూజ్ జలసంధిపై చర్చ జరిగి ఉండొచ్చని అంచనా
- ఇరాన్ యుద్ధం కోరుకోవడం లేదన్న పెజెష్కియాన్
- అర్మేనియా ప్రధాని పషిన్యాన్‌తోనూ మోదీ భేటీ

- మిగతా 2లో

కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సదస్సు సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

## ఎడిటర్ వ్యూ

# ఒక్కరి దానం.. వేలమందికి నీడనిచ్చే మహావృక్షం

### సేవే పరమావధిగా సాగిన జీవితం

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. దివంగత 'పద్మశ్రీ' డాక్టర్ ఎస్.వి. ఆదినారాయణరావు గారు, వారి కుటుంబం సమాజ సేవ కోసం ఆరు ఎకరాల భూమిని కేటాయించడం ఎంతో అభినందనీయమన్నారు. ఆ భూమిలో నేడు కాలేజీ, హరేకృష్ణ మిషన్ ద్వారా మధ్యాహ్న భోజన కార్యక్రమం, వృద్ధుల సంరక్షణ కేంద్రం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని కొనియాడారు. తల్లిదండ్రులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేస్తున్న ఈ రోజుల్లో, వృద్ధుల కోసం అత్యాధునిక కేర్ సెంటర్ నిర్మించడం గొప్ప విషయమని ప్రశంసించారు.

### విలువలతో కూడిన విద్యే లక్ష్యం

"విద్యాశాఖ మంత్రిగా విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాకుండా, విలువలు, నైతికతతో కూడిన విద్యను అందించాల్సిన బాధ్యత నాపై ఉంది. 'అమ్మకి చెప్పలేని పని ఏదీ చేయొద్దు' అనే బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారి మాట ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం కావాలి. అందుకే ఆయనకు కేబినెట్ హోదాతో సలహాదారు బాధ్యతలు అప్పగించాం. ఆయన సూచనలతో ప్రభుత్వ పాఠశాలల్లో విలువలతో కూడిన పుస్తకాలను అందిస్తాం" అని లోకేశ్ వివరించారు. వృద్ధులు గౌరవంగా జీవించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు దేశంలో ఎక్కడా లేని విధంగా వారికి రూ.4,000 పెన్షన్ అందిస్తున్నారని గుర్తు చేశారు.

### విశాఖ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

విశాఖపట్నం అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. "రాష్ట్ర విభజన తర్వాత విశాఖ అభివృద్ధి మనందరి బాధ్యత. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లుగా విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను దేశంలోనే తొలి వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా మారుస్తాం. కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో విశాఖను దేశంలోనే నంబర్ వన్ సిటీగా తీర్చిదిద్దుతాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను చంద్రబాబు అభివృద్ధి చేసిన తరహాలోనే విశాఖ అభివృద్ధిలోనూ కొత్త బెంచ్‌మార్క్ సృష్టిస్తామని అన్నారు.

### అపోహలు వద్దు.. పర్యావరణ పరిరక్షణే ముఖ్యం

అభివృద్ధి విషయంలో ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని లోకేశ్ అన్నారు. "ప్రజల ప్రయోజనాలకు, ప్రకృతికి వ్యతిరేకంగా ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమం చేపట్టదు. డేటా సెంటర్ల విషయంలో కొన్ని అపోహలున్నాయి. నేను వ్యక్తిగతంగా ఇంటెల్ డేటా సెంటర్‌ను పరిశీలించాను. విశాఖలో ఏర్పాటు చేసే డేటా సెంటర్లలో నీటి వినియోగాన్ని తగ్గించే ఎయిర్ కూలింగ్ వంటి ఆధునిక సాంకేతికతలకు ప్రాధాన్యం ఇస్తాం" అని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అన్ని విషయాల్లో పర్ఫెక్ట్ అని చెప్పడం లేదని, ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని, అవసరమైన చోట సరిదిద్దుకుంటూ ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, విష్ణు కుమార్ రాజు, ఫౌండేషన్ ఛైర్మన్ రొక్కమ్ శశి ప్రభ, హరే కృష్ణ మూవ్‌మెంట్ అధ్యక్షుడు నిస్కించన భక్త దాస తదితరులు పాల్గొన్నారు.

# యూపీలో విషాదం.. బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుళ్లు, 11 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

చెలరేగిన మంటలు వరుస పేలుళ్లకు దారితీయడంతో 11 మంది సజీవ దహనం అయ్యారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. పిప్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని మనౌరి బజార్‌లో జరిగిన ఈ దుర్ఘటనతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగతో నిండిపోయింది. జిల్లా మేజిస్ట్రేట్ అమిత్ పాల్ శర్మ కథనం ప్రకారం, ప్రమాద సమాచారం అందిన వెంటనే అధికార యంత్రాంగం, పోలీసు బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యల కోసం జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (చీణ=ఖీ), రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ూణ=ఖీ) బృందాలను రంగంలోకి దించారు. ఇప్పటివరకు 11 మృతదేహాలను వెలికితీసినట్లు ఆయన ధ్రువీకరించారు. గాయపడిన ఐదుగురిని మెరుగైన చికిత్స కోసం ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూప్ రాణి నెహ్రూ (ూ=చీ) ఆసుపత్రికి తరలించారు. పేలుళ్ల తీవ్రతకు ఫ్యాక్టరీ భవనంతో పాటు సమీపంలోని కొన్ని నిర్మాణాలు కూడా కుప్పకూలాయి. శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకొని ఉండవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ దుర్ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా మేజిస్ట్రేట్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిందితులపై కఠినమైన సెక్షన్ల కింద క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, వారి ఆస్తులను జప్తు చేసేందుకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని, గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఒకే కుటుంబానికి చెందిన పలువురు ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమని అన్నారు. క్షతగాత్రుల ప్రాణాలు కాపాడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి వర్గాలకు సూచించారు. ప్రమాద స్థలంలో బంధువులు తమ వారి కోసం శిథిలాల మధ్య వెతుకుతున్న దృశ్యాలు, ఆసుపత్రుల వద్ద ఆత్మీయుల సమాచారం కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు అక్కడి పరిస్థితికి అద్దం పట్టాయి.

# కరవు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర: సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

నాడు చేసిన సంకల్పం.. నేడు నల్లమల సాగర్‌లో జలసిరిగా మారింది. ఇది భగీరథ ప్రయత్నం.. కొండలు వస్తే తొలిచి ముందుకెళ్లాం. ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన ప్రజలకు పాదాభివందనం చేస్తున్నాను. నిర్వాసితులు కూడా సంతోషంగా ఉండాలనేది నా ఆకాంక్ష. ఆర్థికంగా కష్టాలున్నా.. ఎక్కడా వెనకడుగు వేయలేదు. వాన కోసం ఆకాశం వైపు చూసిన రైతుల బాధలు చూశాం. బోరు వేస్తే నీళ్లు పడక అప్పుల్లో కూరుకుపోయిన కుటుంబాలను చూశాం. పనులు దొరక్క ఊరు విడిచి వెళ్లిన కూలీలను చూశాం. ఇక ఆ పరిస్థితులు ఉండవు.

ఫ్లోరైడ్ అనే పదం మరచిపోతాం. 2019లో గొడ్డలి పార్టీ రాకతో వెలిగొండ ప్రాజెక్ట్‌కు గ్రహణం పట్టింది. 2024లో వెలిగొండకు పట్టిన గ్రహణం వీడింది. గత ప్రభుత్వంలో కేవలం 2.77 శాతమే పనులు చేశారు. నిర్వాసితుల కోసం జీవో ఇచ్చి చెల్లింపులతో మోసం చేశారు. వెలిగొండ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేశామని డ్రామాలాడారు. ఫేక్ ప్రచారాలతో కరవు రైతుల జీవితాలతో ఆడుకున్నవారిని ఏమనాలి? ప్రధాని మోదీ సాయం.. మిత్రుడు పవన్ సహకారంతో ముందుకెళ్తున్నాం. కరవుతో పోరాడిన రైతన్నకు కృష్ణా జలాలతో స్వాగతం పలికాం. వెలిగొండ అంటే ఫ్లోరైడ్ కష్టానికి ముగింపు. వెలిగొండ బంగారు కొండ అవుతుంది. కరవుపై గెలవాలన్న సంకల్పంతో ముందడుగు వేశాం. కరవు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర ఇది. 2024 ఎన్నికల సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కల్యాణ్, నేనూ కలిసి రాష్ట్ర పునర్నిర్మాణంపై మాట ఇచ్చాం. మాపై విశ్వాసం ఉంచి ఎన్నికల్లో తిరుగులేని ఆధిక్యమిచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల రాష్ట్రానికి అన్నీ ప్రయోజనాలే.

### నీటి సమస్యకు పరిష్కారం.. నదుల అనుసంధానం..

చేతగాకపోతే తప్పు లేదు.. చేశామని మోసం చేస్తేనే పెద్ద తప్పు. ఫేక్ మాటలు చెప్పేవారిని నిలదీయకపోతే అవే వాస్తవాలు అనుకుంటారు. ఆవేదనతో చెబుతున్నా.. ఫేక్ మాటలను సమర్థంగా తిప్పికొట్టాలి. నీటి సమస్యకు ఏకైక పరిష్కార మార్గం.. నదుల అనుసంధానం. నదుల అనుసంధానం జరగాలంటే.. ప్రధాని మోదీకే సాధ్యం. పోలవరం రాష్ట్రానికే జీవనాడి. పోలవరాన్ని 2027 మార్చి నాటికి పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. రాబోయే కృష్ణా పుష్కరాలను మార్కాపురంలో కూడా చేసుకోబోతున్నాం. గోదావరి నీళ్లు కూడా నల్లమలసాగర్‌కు రావాలి. ఉత్తర భారత్‌లో నదుల అనుసంధానానికి అనేక సమస్యలు పరిష్కరించారు. దక్షిణ భారత్‌లో కూడా గోదావరి, కావేరి అనుసంధానం చేయాలి. గోదావరి నీళ్లు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. వృథాగా వెళ్లే నీటిని దారిమళ్లిస్తే సంపద సృష్టించొచ్చు. నదుల అనుసంధానంతో దేశం సుభిక్షంగా ఉంటుంది. ఎల్లుండే పోలవరం ఎడమకాల్వ ద్వారా గోదావరి జలాలను అనకాపల్లికి తీసుకెళ్తున్నాం. ప్రతి నీటిబొట్టును భూగర్భ జలాలుగా మార్చుకోవాలి. నదుల అనుసంధానం జరిగితేనే మంచి భవిష్యత్తు ఉంటుంది.

నల్లమలసాగర్ నుంచి ప్రతిఇంటికి కుళాయి ద్వారా నీరిస్తాం. రూ.లక్ష కోట్ల గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్ట్‌లో మార్కాపురాన్ని భాగం చేశాం. వెనుకబడిన ఈ ప్రాంతం పొరుగు జిల్లాలకు పోటీగా నిలుస్తుంది. వెలిగొండ తొలి దశతో ఆగము.. ఫేజ్ 2 కూడా 2028 నాటికి పూర్తి చేస్తాం. 2047 స్వర్ణాంధ్రకు అందరూ సిద్ధమని సంకల్పించాలి. నాకు రాజకీయం అంటే ఎన్నికలు కాదు.. ప్రజల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడం. ఓట్లు ఆశించి కాదు.. మార్పు ఆశించి పనిచేస్తా. నెక్ట్స్ ఎన్నికల కోసం కాదు.. నెక్ట్స్ జనరేషన్ కోసం పనిచేస్తా. నా ఊపిరి ఉన్నంత వరకు తెలుగు జాతి కోసం కష్టపడతా. అందరం కలిసి తెలుగు జాతిని ప్రపంచంలోనే నంబర్ వన్ చేదాం" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# రెండ్రోజుల పాటు పులివెందులలో జగన్ పర్యటన

వైసీపీ అధినేత జగన్ తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. సెప్టెంబర్ 1, 2 తేదీల్లో ఈ పర్యటన జరగనుంది. దివంగత మాజీ ముఖ్యమంత్రి, తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో జగన్ పాల్గొననున్నారు. పర్యటన షెడ్యూల్ ప్రకారం, సెప్టెంబర్ 1వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు జగన్ పులివెందుల చేరుకుంటారు. అనంతరం భాకరాపురంలోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారు. ఆ రోజు రాత్రికి పులివెందులలోని తన నివాసంలోనే బస చేస్తారు.

ఇక సెప్టెంబర్ 2వ తేదీన ఉదయం పులివెందుల నివాసం నుంచి బయలుదేరి 7:45 గంటలకు ఇడుపులపాయ చేరుకుంటారు. అక్కడ వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, తండ్రి సమాధి వద్ద నివాళులర్పిస్తారు. వర్ధంతి కార్యక్రమం పూర్తయిన అనంతరం జగన్ అక్కడి నుంచి తిరుగు ప్రయాణమవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రతీ ఏటా వైఎస్సార్ వర్ధంతి, జయంతి కార్యక్రమాలకు జగన్ హాజరై నివాళులు అర్పించడం తెలిసిందే.

# రేవంత్ క్యాబినెట్‌లో మంత్రులకు స్వేచ్ఛ లేదా?

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో మంత్రులకు పూర్తిస్థాయి స్వేచ్ఛ లేదని అన్నారు. మంత్రులు తమ శాఖలపై పూర్తి అధికారం, హక్కులతో పనిచేసే అవకాశం కల్పించాలని సూచించారు. వారికి తగిన స్వేచ్ఛ ఇవ్వకపోతే రానున్న రోజుల్లో కొత్త సమస్యలు తెరపైకి వచ్చి ప్రభుత్వం ఇబ్బందుల్లో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డిపై కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలను కూనంనేని తప్పుబట్టారు. రాజకీయాల్లో విధానాలపై విమర్శలు చేయడం సహజమేనని అన్నారు. అయితే ముఖ్యమంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో భూ సమస్యలపైనా కూనంనేని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు కోటి ఎకరాల భూములను నిషేధిత జాబితాలో

పెట్టడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం అలసత్వంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే పరిష్కారం చూపడంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

# విజయ్ ప్రధాని అభ్యర్థిత్వం రగడ.. కాంగ్రెస్, డీఎంకే నేతల ఫైర్

తమిళనాడులో అధికార టీవీకే (తమిళిగ వెట్రి కళగం) పార్టీ, ముఖ్యమంత్రి విజయ్‌ను 2029 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రస్తావిస్తుండడం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. దీనిపై డీఎంకేతో పాటు మిత్రపక్షమైన కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా స్పందిస్తూ, వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. ఒకవేళ ఇదే ప్రచారం కొనసాగితే మంత్రివర్గం నుంచి వైదొలిగేందుకైనా వెనుకాడబోమని కాంగ్రెస్ హెచ్చరించడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఇటీవల తిరుప్పూర్‌లో నిర్వహించిన ఒక సమావేశంలో టీవీకే సీనియర్ నేత, రెవెన్యూ శాఖ మంత్రి కే.ఏ. సెంగొట్టయన్ మాట్లాడుతూ, విజయ్ కేవలం తమిళనాడుకే పరిమితం కాదని, దేశాన్ని సమర్థవంతంగా నడిపించగల సత్తా ఉన్న నాయకుడని కొనియాడారు. ఆయన స్థాయి ఎంజీఆర్, జయలలితలను మించి ఉంటుందని ప్రశంసించారు. అంతేకాకుండా, టీవీకే అంతర్గతంగా నిర్వహించిన ఒక సర్వే ప్రకారం ప్రధాని రేసులో నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీ తర్వాత విజయ్ మూడో స్థానంలో ఉన్నారని ఆ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేస్తున్నాయి. ఈ పరిణాలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ లేదా ఇండియా కూటమి తరఫున రాహుల్ గాంధీయే ప్రధానమంత్రి అభ్యర్థి అని ఆ పార్టీ సీనియర్ నేత మాణికం ఠాగూర్ స్పష్టం చేశారు. ఈ నిర్ణయానికి టీవీకే మద్దతు తెలపని పక్షంలో తమిళనాడు మంత్రివర్గం నుంచి కాంగ్రెస్ వైదొలిగే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. మరోవైపు, డీఎంకే నేత భారతి ఈ వ్యాఖ్యలను ఎద్దేవా చేస్తూ, "ఊహలకు హద్దులుండవు, రేపు విజయ్ ఏకంగా ఐక్యరాజ్యసమితి చీఫ్ అవుతారని కూడా అంటారేమో" అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. మరో మిత్రపక్షమైన ఎండీఎంకే సైతం ఈ వాదనను వ్యతిరేకించింది. ఇండియా కూటమికి రాహుల్ గాంధీ మాత్రమే ప్రధానమంత్రి అభ్యర్థి అని, టీవీకే నేతలు ఇటువంటి ప్రచారాలను కట్టిపెట్టాలని సూచించింది. వెరసి, '2029లో విజయ్ ప్రధాని' అనే నినాదం తమిళనాడు అధికార కూటమిలో తీవ్ర చర్చకు దారితీయడమే కాకుండా, మిత్రపక్షాల మధ్య పొడచూపిన విభేదాలను బహిర్గతం చేస్తోంది.

# పౌరసేవల్లో డేటా అనలటిక్స్.. పాలనలో కొత్త శకానికి చంద్రబాబు శ్రీకారం

- మొదటి పేజి తరువాయి

తన క్యాంపు కార్యాలయంలో 'రియల్ టైమ్ గవర్నెన్స్' (ఆర్టీజీ)పై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం, అల్లూరి విమానాశ్రయం వంటి కార్యక్రమాలకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారని, ఇదే స్ఫూర్తిని ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ కొనసాగించి, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు. రాష్ట్రంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటివరకు తాను 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో 20 సార్లు పాల్గొన్నానని గుర్తుచేశారు. ఇదే క్రమంలో సంక్షేమ హాస్టళ్లలో పారిశుద్ధ్య నిర్వహణను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని నిర్దేశించారు. ప్రతి నెలా మొదటి ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులను హాస్టళ్లకు ఆహ్వానించి, అక్కడి పరిస్థితులు, భోజనం, తాగునీటి సౌకర్యాలపై వివరించాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయన్నారు. అదేవిధంగా అన్నా క్యాంటీన్ల ద్వారా అన్నార్తులకు సాయం అందించే దాతలను గుర్తించి ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వంలోని అన్ని శాఖలు తమ సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లోనే అందించాలని చంద్రబాబు ఆదేశించారు. రెవెన్యూ సహా అన్ని విభాగాలు ధ్రువపత్రాలను

ఆన్‌లైన్‌లోనే జారీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమీకృత సేవల విధానం ద్వారా ప్రజలకు వేగంగా నిర్ణయాలు అందేలా చూడాలని అన్నారు. పనితీరు ఆధారంగా జిల్లా, నియోజకవర్గ స్థాయిలో బాధ్యులకు ర్యాంకులు ఇవ్వాలని, లోటుపాట్లను ఎప్పటికప్పుడు సమీక్షించుకుని సరిదిద్దుకోవాలని స్పష్టం చేశారు.

వ్యవసాయ రంగంలో 'అవేర్' (ూూఔూ=జు) వేదిక ద్వారా రాష్ట్రంలోని సాగు పరిస్థితిని ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి, రైతులకు అవసరమైన సూచనలు అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రకృతి సేద్యం చేసే రైతులను పూర్తిస్థాయిలో ప్రోత్సహించాలన్నారు. ఉద్యాన పంటలను కాపాడుకునేందుకు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న 5.70 లక్షల ఎకరాల భూమిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా వచ్చే దరఖాస్తుల పరిష్కారంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని నిర్దేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సింధు జలాలపై తీర్పు..

## కోర్టుకు ఆ పరిధిలేదన్న భారత్

- మొదటి పేజి తరువాయి

బ్యాంక్ ఏర్పాటు చేసిన మధ్యవర్తిత్వ కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడానికి న్యూఢిల్లీ చెప్పిన కారణం సహేతుకంగా, రద్దుకు సమర్థనీయంగా లేదని పేర్కొంది. జలాల ఒప్పందం పూర్తిస్థాయిలో అమలు చేయాలని సూచించింది. అలాగే, జమ్మూకశ్మీర్‌లో నిర్మిస్తున్న హైడ్రోఎలక్ట్రిక్ పనులపై పరిమితులు విధించింది. దీనిపై భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెంటనే స్పందించింది. ఈ మధ్యవర్తిత్వ న్యాయస్థానం చట్టవిరుద్ధంగా ఏర్పాటైందని, భారత్ సార్వభౌమ నిర్ణయాలపై తీర్పు చెప్పే అర్హత గానీ, అధికార పరిధి గానీ దానికి లేదని స్పష్టంచేసింది. ఈ కోర్టును మొదటి నుంచీ భారత్ గుర్తించలేదని, దాని విచారణలకు ఎప్పుడూ హాజరుకాలేదని తెలిపింది. కాబట్టి ఆ న్యాయస్థానం ఇచ్చే తీర్పులు ఏవీ చెల్లవని, భారత్ చేపట్టే ప్రాజెక్టులపై వాటి ప్రభావం ఉండదని తేల్చిచెప్పింది.

### ఏమిటీ ఒప్పందం?

సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై 1960 సెప్టెంబరులో నాటి భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున ప్రవహించే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారతదేశానికి హక్కులు లభించాయి. సింధు నదితోపాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ మద్దతు ఇస్తోందనే కారణంతో 2025 ఏప్రిల్‌లో భారతదేశం ఈ ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఉగ్రవాదాన్ని శాశ్వతంగా అణచివేసే వరకు ఈ ఒప్పందం పునరుద్ధరణ ఉండదని భారత్ స్పష్టం చేసింది.

# ఇరాన్ అధ్యక్షుడితో మోదీ భేటీ..

## యుద్ధం తర్వాత తొలిసారి ముఖాముఖి చర్చలు

- మొదటి పేజి తరువాయి

ఫిబ్రవరిలో ఇరాన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత మోదీ, పెజెష్కియాన్ ముఖాముఖిగా సమావేశం కావడం ఇదే తొలిసారి.

ఇరువురు నేతలు ఏ అంశాలపై చర్చించారనే విషయం పూర్తిగా వెల్లడికాలేదు. అయితే హర్మూజ్ జలసంధిపై ఇరాన్ విధించిన దిగ్బంధం చర్చల్లో ప్రస్తావనకు వచ్చి ఉండొచ్చని తెలుస్తోంది. కిర్గిజిస్థాన్ పర్యటన తొలి దశలో మోదీతో పెజెష్కియాన్ సమావేశమై చర్చలు జరిపినట్లు భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం తెలిపింది. బిష్కెక్ బయలుదేరే ముందు పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ యుద్ధాన్ని కోరుకోవడం లేదని చెప్పారు. అయితే తమపై జరిగే దాడులకు బలంగా, దృఢంగా స్పందిస్తామని స్పష్టం చేశారు. తమ ప్రాంతంలో అస్థిరత అన్ని దేశాలకు నష్టమేనని అన్నారు. ఆర్థిక, భద్రతా లక్ష్యాల కోసం దేశాల మధ్య సహకారం అవసరమని పేర్కొన్నారు. అర్మేనియా ప్రధాని నికోల్ పషిన్యాన్‌తోనూ మోదీ భేటీ అయ్యారు. రక్షణ, ఆర్థికం, ఔషధాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సంస్కృతి, విద్య రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పెంచే అంశాలపై చర్చించారు. పశ్చిమాసియాలో పరిస్థితితో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. అర్మేనియాతో సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని మోదీ తెలిపారు. తర్వాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ భేటీ కానున్నారు. కిర్గిజిస్థాన్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ఆరో ప్రపంచ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవంలోనూ మోదీ పాల్గొననున్నారు.

# పరిశ్రమలన్నీ 33 శాతం పచ్చదనాన్ని పాటించాలి

- మొదటి పేజి తరువాయి

పాటించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్టు చేశారు. కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి పరిశ్రమ తన ప్రాంగణంలో కనీసం 33 శాతం పచ్చదనాన్ని అభివృద్ధి చేసి, సంరక్షించే బాధ్యతను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి పారిశ్రామికవేత్త దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ముందుకు తీసుకెళ్లాలన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రకాల పరిశ్రమలు 33 శాతం పచ్చదనం నిబంధనను కచ్చితంగా అమలు చేసేలా కాలుష్య నియంత్రణ మండలి, ఏపీ-గ్రీన్ సంస్థలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 2026 గణాంకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా పోర్టులు, సిమెంట్, మైనింగ్, ఎనర్జీ, ఆహార శుద్ధి, ప్లాస్టిక్, పేపర్, వస్త్రాలు తదితర రంగాలకు చెందిన సుమారు 3,400 పరిశ్రమలు, కంపెనీలు వేలాది ఎకరాల విస్తీర్ణంలో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. ఇప్పటికే కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 14 రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, తొలి విడతగా పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రవ్యాప్తంగా 26 పరిశ్రమల్లో 129 ఎకరాల విస్తీర్ణంలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పరిశ్రమలు 33 శాతం పచ్చదనం లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనాన్ని సాధించాలన్న మహత్తర సంకల్పంలో పారిశ్రామిక వర్గాలు చురుకుగా భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.

## హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కొరకు ఎల్.ఇ.డి వాహనం ప్రారంభం.

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికశుక్ల.



**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 31:**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశానుసారం ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి కాంపెయిన్ -2026 లో భాగంగా జిల్లా లో హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కొరకు ఎల్ ఇ డి వాహనం ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఎల్ ఇ డి వాహనం జిల్లా లో 15 రోజుల పాటు వివిధ గ్రామాల్లో బాగా రద్దీ గా ఉన్న ప్రాంతాల్లో ప్రజలకు హెచ్ఐవి పై అవగాహన కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పడం జరిగింది.అంతేకాకుండా ప్రజలందరూ కూడా ఈ హెచ్ఐవి పై అవగాహన కలిగి ఉండాలని, జిల్లా లో ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవి నిర్ధారణ పరీక్ష ఉచితంగా చేస్తారని,హెచ్ఐవి ఉన్నవారు క్రమంతప్పకుండా ప్రభుత్వం వారు అందించే ఏ ఆర్ టి మందులు వాడాలని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రత్న మన్మోహన్, జిల్లా లెప్రసి ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ మాధవి లత, దిశ సిపియం జనీభాష, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ కిరణ్ హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ పి.డి ఆనంద్ బెంజిమెన్,జిల్లా లో ఐ సిటిసి, ఏఆర్టి మరియు డి ఎస్ ఏర్ సి సిబ్బంది, జిల్లా లోని టిఐ ఎన్జీవోస్ ,ఎల్ డబ్ల్యు ఎస్ సి ఎస్ సి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పెన్ పవర్
## సెంట్రల్ ఆంధ్ర
ఏన్.టి.ఆర్ జిల్లా । కృష్ణా । గుంటూరు । పల్నాడు । బాపట్ల

## ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి

**- పెరిగిన నిత్యావసర ధరలను నియంత్రించాలి**
**- పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి**



**చీరాల, ఆగస్టు 31 (పెన్ పవర్):**
ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని దళిత బహుజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ జిలాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం చీరాల తహసిల్దార్ కార్యాలయం వద్ద ప్రజా సమస్యలపై నిరసన కార్యక్రమం నిర్వహించి, అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా షేక్ జిలాని మాట్లాడుతూ.. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు, మధ్యతరగతి కుటుంబాలకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.చీరాల మసీదు సెంటర్ నుంచి కొత్తపేటకు వెళ్లే ప్రధాన రహదారికి శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన కోరారు. ఈ మార్గంలో పలు ఆసుపత్రులు, కళాశాలలు ఉండటంతో రహదారి సక్రమంగా లేక విద్యార్థులు, రోగులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మసీదు సెంటర్లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, పెండింగ్లో ఉన్న డ్రైనేజీ పనులను వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు.ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రభుత్వం చొరవ చూపాలని షేక్ జిలాని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పదవులు..
## కృష్ణాజిల్లా నేతలకు ఘన సత్కారం



**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 31**
వైఎస్సార్‌సీపీ రాష్ట్రస్థాయి పదవులు దక్కించుకున్న కృష్ణాజిల్లా నాయకులను మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ఘనంగా సత్కరించారు. గూడూరు మండల ఎంపీపీ శ్రీ సంగా మధుసూదనరావు రాష్ట్ర బూత్ కమిటీల విభాగం ఉపాధ్యక్షులుగా, మాజీ స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ శ్రీ కారుమంచి కామేశ్వరరావు రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పేర్ని వెంకట్రామయ్య నూతనంగా రాష్ట్ర పదవులు చేపట్టిన సంగా మధుసూదనరావు, కారుమంచి కామేశ్వరరావులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి క్రమశిక్షణతో పనిచేస్తూ, ప్రజలకు మరింత చేరువగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.రాష్ట్రస్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టిన ఇద్దరు నాయకులకు కృష్ణాజిల్లా నుంచి పార్టీ శ్రేణులు, నాయకులు అభినందనలు తెలిపారు. తమపై నమ్మకంతో రాష్ట్ర పదవులు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని నూతనంగా నియమితులైన నాయకులు పేర్కొన్నారు.

## కరువు నేలకు కృష్ణమ్మను తెచ్చిన ఘనత చంద్రబాబుదే: ఎమ్మెల్యే మాలకొండయ్య

- వెలుగొండకు నీటిని విడుదల చేసి ప్రారంభించింది చంద్రబాబే
- అభివృద్ధి పనులను తమ ఖాతాలో వేసుకోవడం వైసీపీ నేతల దిగజారుడుతనం



**చీరాల, ఆగస్టు 31, (పెన్ పవర్):**
కరువు నేలకు కృష్ణమ్మను తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిదేనని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య స్పష్టం చేశారు. ఎన్నికల ముందు నీళ్లు లేని ప్రాజెక్టును సెట్టింగులతో జాతికి అంకితం చేసి ప్రజలను మోసం చేసిన ఘనత మాజీ సీఎం జగన్‌కే దక్కుతుందని విమర్శించారు. వెలుగొండ ప్రాజెక్టుకు ఆనాడు శంకుస్థాపన చేసిన చంద్రబాబునాయుడే నేడు నీటిని విడుదల చేసి ప్రారంభించారని తెలిపారు.
జగన్ వెలుగొండ ప్రాజెక్టును తన గొప్పతనంగా చెప్పుకోవడం క్రెడిట్ చోరీకి నిదర్శనమని ఎమ్మెల్యే మండిపడ్డారు. కృష్ణమ్మ కరువు నేలను తాకుతున్న వేళ ఆయా ప్రాంతాల ప్రజల సంతోషం వెలకట్టలేనిదని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టుతో పాత పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పారు.రెండు రోజుల్లో పోలవరం కూడికాలువ ద్వారా నీటిని విడుదల చేయడం కూడా చారిత్రాత్మక నిర్ణయమని మాలకొండయ్య పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు నీరందిస్తున్న చంద్రబాబునాయుడిని ప్రజలు అపర భగీరథుడిగా చూస్తున్నారని అన్నారు.
వైసీపీ నాయకులు మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తే, చంద్రబాబునాయుడు అభివృద్ధి పనులను చేసి చూపిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను తాము చేసినట్లుగా వైసీపీ నాయకులు చెప్పుకోవడం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు.
ఇదే స్ఫూర్తితో చీరాల నియోజకవర్గంలోని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేపట్టి సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ప్రస్తుతం వర్షాలు సరిగా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, అయితే గతంలో చంద్రబాబునాయుడు ముందుచూపుతో ఏర్పాటు చేసిన పట్టిసీమ ఎత్తిపోతల పథకం కృష్ణా డెల్టాకు ఎంతో ఉపయోగపడిందని గుర్తుచేశారు.

## ఫిజికల్ సైన్స్ పోస్టులకు విద్యా బోధకుల నియామకం



**పెడన, పెన్ఆ పవర్, ఆగస్టు 31**
పెడన మండలంలోని తోటమూల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొంకేపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న రెండు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయ పోస్టులకు జిల్లా విద్యాశాఖ ద్వారా ఇద్దరు విద్యా బోధకులను నియమించారు. తోటమూలకు చెందిన ఇద్దరు విద్యా బోధకులకు సోమవారం నియామక పత్రాలను మండల విద్యాశాఖ అధికారి1 ఎన్. సలోమి అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా భౌతిక శాస్త్రంపై విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించేలా బోధన సాగించాలని తెలిపారు. నియామకాలు పూర్తవడంతో ఆయా పాఠశాలల్లో భౌతిక శాస్త్ర బోధనకు ఎదురవుతున్న ఇబ్బందులు తొలగనున్నాయని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. నియామక పత్రాలు అందుకున్న విద్యా బోధకులు వెంటనే విధుల్లో చేరనున్నారు.

## ప్రభుత్వ భూముల పరిరక్షణ
## పేదలకు భూమి హక్కు కల్పించాలనే ఎమ్మార్పీఎస్ డిమాండ్

**- ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలి: ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుబ్బు మాదిగ**



**నరసరావుపేట, పెన్ పవర్ ఆగస్టు 31 :**
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో పలు ప్రజా సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుబ్బు మాదిగ మాట్లాడుతూ, పల్నాడు జిల్లాలో కొందరు ప్రభావశీలులు మరియు రాజకీయ అండదండలతో ప్రభుత్వ భూములను ఆక్రమించి వెంచర్ల పేరుతో వినియోగిస్తున్నారని ఆరోపించారు. అలాంటి ఆక్రమణలను గుర్తించి ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, జిల్లాలో పేదలు మరియు బలహీన వర్గాలకు కేటాయించిన అసైన్డ్ భూములను కొందరు ఆధిపత్య వర్గాలకు చెందిన వ్యక్తులు ఆక్రమించి సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.పల్నాడు జిల్లాలో భూసంబంధిత సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక అధికారిని నియమించి, పేద మరియు బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు జమ్మలమూడి విజయ మాదిగ, మాల మహానాడు నాయకుడు సంగుల చిన్నోడు, పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల జార్జ్ మాదిగతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఐటీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అప్పారావు ని
## ఘనంగా సత్కరించిన శాసనసభ్యులు ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 31:**
కేంద్ర కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న శిక్షణ తరగతులలో “మాస్టర్ ట్రైనర్“గా వ్యవహరిస్తూ వేలాది మంది పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సోషల్ మీడియాపై సమగ్ర అవగాహన కల్పించిన ఐటీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మారెళ్ల అప్పారావుని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రశంసా పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా చిలకలూరిపేట శాసనసభ్యులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మారెళ్ల అప్పారావుని ప్రత్యేకంగాఅభినందించి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.
అనంతరం శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ... “డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ప్రాధాన్యతను గుర్తించి, దానిపై సంపూర్ణ అవగాహనతో మారెళ్ల అప్పారావు పార్టీ నాయకత్వ శిక్షణా శిబిరాల్లో మాస్టర్ ట్రైనర్‌గా విశేష సేవలందించారు.పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో ఆయన కృషి అభినందనీయం“ అని కొనియాడారు.అలాగే మారెళ్ల అప్పారావుతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి, సోషల్ మీడియా విభాగంలో నిరంతరం శ్రమిస్తూ విశేష సేవలు అందిస్తున్న చిలకలూరిపేట నియోజకవర్గ ఐటీడీపీ కార్యవర్గాన్ని, వారి కృషిని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేకంగా ప్రశంసించారు.రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, ఐటీడీపీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవ చేసిన వారికి గౌరవం
## అమరుల కుటుంబాలకు అండగా పల్నాడు పోలీసులు



**- పదవీ విరమణ చేసిన అధికారులు, అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించిన అదనపు ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి**

**నరసరావుపేట, పెన్ పవర్ ఆగస్టు 31 :**
పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం అదనపు ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో పోలీస్ శాఖలో పదవీ విరమణ చేసిన అధికారులు, విధి నిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులతో సంక్షేమ సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన అధికారులు, అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా ఇప్పటివరకు అందిన వివిధ సంక్షేమ పథకాలు, ఆర్థిక ప్రయోజనాలు, పెన్షన్ మరియు ఇతర లబ్ధుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇంకా అందాల్సి ఉన్న ప్రయోజనాలు, పెండింగ్‌లో ఉన్న అంశాలు, కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. పోలీస్ శాఖలో ఎన్నో సంవత్సరాలు సేవలందించిన పదవీ విరమణ చేసిన అధికారులు, విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందాల్సిన ప్రతి ప్రయోజనం అర్హులైన వారికి సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న లబ్ధులకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన అందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. పదవీ విరమణ చేసిన అధికారులు, అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబాల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశం ద్వారా పోలీస్ శాఖలో సేవలందించిన పదవీ విరమణ చేసిన అధికారులు, అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమంపై జిల్లా పోలీస్ శాఖ నిబద్ధతను మరోసారి స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ గోపీనాథ్, జిల్లా పరిపాలన విభాగం అధికారులు షకీలా, రవితేజ, శ్రీనివాసరావు, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు


- జెఎన్‌టీయూకేలో హాస్టల్ భవనాల ప్రారంభోత్సవం
- క్యాడర్ సమావేశ ఏర్పాట్లను పరిశీలించిన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు



**నరసరావుపేట, పెన్ పవర్ ఆగస్టు 31 :**
రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సెప్టెంబర్ 2న నరసరావుపేటలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ ఏర్పాట్లను సోమవారం నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు దగ్గరుండి పరిశీలిస్తున్నారు. పర్యటనలో భాగంగా జెఎన్‌టీయూకే యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, నరసరావుపేటలో నిర్మించిన హాస్టల్ భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ, నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గ కోఆర్డినేటర్ బీటీ నాయుడుతో కలిసి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా ఏఎం రెడ్డి కళాశాల సమీపంలో నిర్వహించనున్న నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ క్యాడర్ సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను కూడా ఎమ్మెల్యే పరిశీలించారు. సమావేశానికి హాజరయ్యే పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత నాయకులకు సూచించారు. మంత్రి నారా లోకేష్ పర్యటనను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాల నిర్వహణ, వేదిక, పార్కింగ్, ఇతర మౌలిక ఏర్పాట్లపై ఎమ్మెల్యే అరవిందబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. పర్యటనలో భాగంగా జరిగే కార్యక్రమాలు సజావుగా జరిగేలా సమన్వయంతో ముందుకు సాగాలని పార్టీ నాయకులు, నిర్వాహకులకు సూచించారు. జెఎన్‌టీయూకే యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నరసరావుపేట మండలం కాకాని గ్రామ సమీపంలోని నరసరావుపేటవినుకొండ రోడ్డులో ఉంది. సెప్టెంబర్ 2న జరగనున్న మంత్రి నారా లోకేష్ పర్యటన నేపథ్యంలో ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పర్యటన విజయవంతం కోసం చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

- ప్రజా ఫిర్యాదుల వేదికకు ఐదు అర్జీలు
- నిబంధనల మేరకు పరిష్కరించాలని అధికారులకు ఆర్డీవో ఆదేశం



**చీరాల, ఆగస్టు 31 (పెన్ పవర్):**
ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆర్డీవో ఎస్. నరసింహారావు తెలిపారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి ఐదు అర్జీలు స్వీకరించారు. ఆర్డీవో ఎస్. నరసింహారావు ఆధ్వర్యంలో అర్జీలను స్వీకరించి, ఆర్డీవో లాగిన్‌లో నమోదు చేశారు.
అనంతరం అందిన అర్జీలను పరిశీలించి, సంబంధిత తహశీల్దార్లకు పంపించారు. అర్జీలలో పేర్కొన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలు తమ సమస్యలను ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆర్డీవో ఎస్. నరసింహారావు తెలిపారు. అందిన ప్రతి అర్జీని సంబంధిత అధికారులకు పంపించి, సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ట్రాక్ అభివృద్ధిని ఓర్వలేకే

## నిరాధారఆరోపణలు కన్నసాని బాజి,శివరామకృష్ణారెడ్డి






**గుంటూరు: పెన్ పవర్, ఆగస్ట్, 31,**
కొరిటెపాడు వాకింగ్ ట్రాక్ నిధుల్లో గోల్‌మాల్ జరిగిందంటూ కొందరు చేస్తున్న ప్రచారాన్ని ట్రాక్ అధ్యక్షుడు కన్నసాని బాజి, జనరల్ సెక్రటరీ బెజవాడ శివరామకృష్ణారెడ్డి తీవ్రంగా ఖండించారు. వాకింగ్ ట్రాక్‌లో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక కొందరు వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా నిరాధార ఆరోపణలు చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని వారు పేర్కొన్నారు.2024 వరకు కొరిటెపాడు వాకింగ్ ట్రాక్ పరిస్థితి ఎలా ఉండేది? ప్రస్తుతం ఏ స్థాయిలో అభివృద్ధి చెందింది? అనే విషయాలను ప్రత్యక్షంగా పరిశీలించిన తర్వాతే ఎవరైనా మాట్లాడాలని సూచించారు. సభ్యత్వ రుసుముల ద్వారా అసోసియేషన్‌కు వచ్చిన నగదులో ఎటువంటి అవినీతి జరగలేదని స్పష్టం చేశారు. సభ్యుల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులు, అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకే అసోసియేషన్ నిధులను వినియోగించినట్లు తెలిపారు.మున్సిపల్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు కూడా అసోసియేషన్ నిధులను డ్రా చేసి వినియోగించారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని వారు ఖండించారు. అసోసియేషన్ తరఫున చేసిన ప్రతి ఖర్చుకు స్పష్టమైన లెక్కలు, సంబంధిత ఆడిట్ రిపోర్టులు ఉన్నాయని పేర్కొన్నారు. కమిటీ సభ్యుల సమక్షంలో తీసుకున్న తీర్మానాల మేరకే అసోసియేషన్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని, వ్యక్తిగత నిర్ణయాలతో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని స్పష్టం చేశారు.తమపై వచ్చిన ఆరోపణల విషయంలో తాము విచారణకు సిద్ధంగా ఉన్నామని, నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి వాస్తవాలను నిగ్గు తేల్చాలని కోరారు. ఈ మేరకు ట్రాక్ ఎన్నికల అధికారికి వినతిపత్రం అందజేయడంతో పాటు, గుంటూరు నగరపాలక సంస్థ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలోనూ సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతుంటే, కొందరు వైసీపీ నేతలు రాజకీయ దురుద్దేశంతో అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. "మేమేం చేశామో ట్రాక్‌లో కనిపిస్తున్న అభివృద్ధే చెబుతుంది. ట్రాక్‌లో నిత్యం వాకింగ్ చేసే ఏ సభ్యుడిని అడిగినా వాస్తవాలు తెలుస్తాయి. ఆరోపణలు చేయడం కాదు.. ఆధారాలతో నిరూపించాలి. అధికారికంగా విచారణ జరిపి నిజానిజాలను ప్రజల ముందుంచాలని మేమే కోరుతున్నాం" అని కన్నసాని బాజి, బెజవాడ శివరామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

- పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక
- అత్తింటి వేధింపులు, ఆర్థిక మోసాలు, స్థల వివాదాలపై 54 అర్జీలు



**బాపట్ల, ఆగస్టు 31 (పెన్ పవర్):**
ప్రజా సమస్యలను బాధ్యతాయుతంగా పరిశీలించి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన అర్జీదారుల నుంచి ఎస్పీ బి. ఉమామహేశ్వర్‌తో పాటు అదనపు ఎస్పీ ఎల్. సుధాకర్, రేపల్లె డీఎస్పీ షేక్ అబ్దుల్ అజీజ్ అర్జీలను స్వీకరించారు. అత్తింటి వేధింపులు, ఆర్థిక మోసాలు, స్థల వివాదాలు తదితర సమస్యలపై మొత్తం 54 మంది అర్జీదారులు తమ విన్నపాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో సమగ్రంగా విచారించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. బాధితుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అర్జీలపై తీసుకున్న చర్యలు, పరిష్కారానికి సంబంధించిన వివరాలతో నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక విభాగానికి పంపాలని ఆదేశించారు.కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక విభాగం ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, ఎస్ఐ లక్ష్మీరాజ్యం, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం

- సెప్టెంబర్ 5న చల్లారెడ్డిపాలెంలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన
- ప్రజా సమస్యల పరిష్కారానికి కీర్తి పూర్ణ చొరవ.. గ్రామస్తుల ప్రశంసలు



**చీరాల, ఆగస్టు 31 (పెన్ పవర్):**
వేటపాలెం మండలంలోని చల్లారెడ్డిపాలెం గ్రామంలో గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి సెప్టెంబర్ 5న శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. గ్రామ పెద్దలు, ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించారు.
గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కీర్తి పూర్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. ముఖ్య అతిథిగా చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ హాజరుకానున్నారు. గ్రామ ప్రజలు, పెద్దలు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

**ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ**

గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన సొంత సమస్యలుగా భావించి వాటి పరిష్కారానికి కీర్తి పూర్ణ నిరంతరం కృషి చేస్తున్నారని స్థానికులు తెలిపారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా అనే విషయాలను ఆరా తీస్తున్నారని పేర్కొన్నారు.
ప్రజలు తమ సమస్యలను తెలియజేసిన వెంటనే స్పందించి, అవసరమైన సమస్యలను చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారని స్థానికులు తెలిపారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్న నాయకుడిగా కీర్తి పూర్ణకు గ్రామంలో గుర్తింపు లభించిందని పేర్కొన్నారు.
గ్రామాభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమని గ్రామ పెద్దలు, ప్రజలు అన్నారు. ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం గ్రామంలో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.
సెప్టెంబర్ 5న నిర్వహించనున్న శంకుస్థాపన కార్యక్రమానికి గ్రామ ప్రజలు, పెద్దలు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# విద్యార్థుల అభివృద్ధే ధ్యేయంగా సేవలందించిన ముక్కు కిషోర్

**పెడన,పెన్ పవర్ ఆగస్టు 31**
ఉపాధ్యాయ వృత్తిలో 41 సంవత్సరాల పాటు సేవలందిస్తూ ఎంతోమంది విద్యార్థుల అభివృద్ధికి కృషిచేసిన పెడన మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల, రామలక్ష్మి వీవర్స్ కాలనీ ప్రధానోపాధ్యాయుడు ముక్కు కిషోర్ ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను విద్యాశాఖ అధికారులు, పాఠశాల నిర్వహణ కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు.1985లో అవనిగడ్డలో ద్వితీయ శ్రేణి ఉపాధ్యాయుడిగా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించిన కిషోర్ 2009లో తోట్లవల్లూరులో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొందారు. అనంతరం పెడన మండలంలోని నందిగామ, మడక తదితర ప్రాథమిక పాఠశాలల్లో విధులు నిర్వహించి, చివరగా రామలక్ష్మి వీవర్స్ కాలనీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా సేవలందించారు.ఏ పాఠశాలలో పనిచేసినా విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, సమగ్ర వికాసానికే ఆయన ప్రాధాన్యం ఇచ్చారని పలువురు కొనియాడారు. నాలుగు దశాబ్దాలకు పైగా విద్యారంగానికి చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి1 ఎన్. సలోమి, 22వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ పి. సుధ, ఉపాధ్యాయ సిబ్బంది, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని కిషోర్‌ను సత్కరించారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సాగాలని పలువురు ఆకాంక్షించారు.



# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు ఘన ఏర్పాట్లు


## - 500 మంది కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ: కొట్టే సాయి

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ఆగస్టు 31:**
జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సెప్టెంబర్ 2న శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి తెలిపారు. ఇందులో భాగంగా సుమారు 500 మంది కార్యకర్తలతో ఏపీ సీడ్స్ నుంచి జనసేన పార్టీ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.
యూత్ వింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు, పవన్ కళ్యాణ్ తీసుకునే నిర్ణయాలను కార్యకర్తలకు తెలియజేసేందుకు ఎల్‌ఈడీ స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటలకు కార్మికులకు అల్పాహారం, 8 గంటలకు రాఘవేంద్ర మఠంలో ప్రత్యేక పూజలు, అనంతరం అన్నదానం నిర్వహించనున్నట్లు చెప్పారు. పట్టణంలోని మూడు ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు కొట్టే సాయి పేర్కొన్నారు.

# బలిజల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలి..

## మంత్రి కందుల దుర్గేష్‌కు బలిజ సంఘీయుల వినతి--

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగస్టు 31**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సినిమా, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సోమవారం నంద్యాల పట్టణానికి విచ్చేశారు. ఈ సందర్భంగా పలువురు బలిజ సంఘ నాయకులు, ప్రతినిధులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బలిజ సంఘీయులు తమ సామాజిక వర్గానికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బలిజల సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. బలిజ యువతకు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు మరింత విస్తరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే బలిజ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందించాలని కోరారు. నంద్యాల ప్రాంతంలో బలిజ సంఘం అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు.బలిజ సంఘీయుల విజ్ఞప్తులను మంత్రి కందుల దుర్గేష్ సానుకూలంగా విని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో బలిజ సంఘ నాయకులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బలిజ సంఘ నాయకులు, ప్రతినిధులు, సంఘీయులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్, సోషల్ మీడియాపై యువత అప్రమత్తంగా ఉండాలి

## సీనియర్ న్యాయవాది గుమ్మల రాజేశ్వరరావు



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ఆగస్టు 31:**
యువత డ్రగ్స్, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని సీనియర్ న్యాయవాది గుమ్మల రాజేశ్వరరావు సూచించారు. భాబు అగ్రహారం సమీపంలోని వంశీ జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం, రీల్స్, సోషల్ మీడియా వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించారు.డ్రగ్స్ బారిన పడితే భవిష్యత్తుతో పాటు కుటుంబ జీవితం కూడా నాశనమయ్యే ప్రమాదం ఉందని, సోషల్ మీడియాలో చేసే పోస్టులు, వీడియోల విషయంలో కూడా చట్టపరమైన పరిణామాలను గుర్తుంచుకోవాలని సూచించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు శ్రీరామ్, గరికపాటి రమేష్‌బాబు, పారా లీగల్ వాలంటీర్, కోర్టు సిబ్బంది, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు వాకా రమేష్ హఠాన్మరణంపై ఎమ్మెల్యే సోమిరెడ్డి దిగ్భ్రాంతి..!!

**గూడూరు: పెన్ పవర్, ఆగస్టు 31**
రోడ్డు ప్రమాదంలో మనుబోలు యాక్ట్ రిపోర్టర్‌ి వాకా రమేష్ దుర్మరణంమనుబోలు నుంచి సొంతూరు గ్రామమైన రామదాసుకండ్రిగకు వెళుతుండగామార్గం మధ్య లో కొమ్మలపూడి వద్ద ఆటో అదుపు తప్పి బోల్తా పడ్డాడం తో ఈ రోడ్డు ప్రమాదజరిగింది. ఈ ప్రమాదం లో రమేష్ మృతి చెందారు.ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.ఎప్పుడూ నవ్వుతూ కనిపించే రమేష్ చిన్నవయస్సులో కానరాని లోకాలకు చేరడం బాధాకరం ఆయన అన్నారు.వార్తల సేకరణలో ఎంతో ఉత్సాహంగా పనిచేసే రమేష్ మనమధ్య లేకపోవడం జీర్ణించుకోలేని విషయమాని. అలాగేరమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానమన్నారు



## ప్రమాదాల్ని, మరణాల్ని రాజకీయం చేసే దుస్థితికి

# తాము దిగజారలేదు : ప్రత్తిపాటి

- రోడ్డెక్కితేనో, ధర్నాలు చేస్తేనో ప్రభుత్వ సాయం రాలేదని తెలుసుకోండి : ఎంపీ లావు
- ఎమ్మెల్యే ప్రత్తిపాటి కృషి వల్లే ప్రభుత్వ సాయం అందిందన్న లావు.
- తాము బాధితుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించకముందే ఎమ్మెల్యే, ఎంపీ, అధికారులు మృతులకు న్యాయం చేసేందుకు కృషి చేశారన్న సీపీఐ నేత ఈశ్వరయ్య.





**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 31:**

చిలకలూరిపేట : ప్రమాదాల్ని, మరణాల్ని, దుర్ఘటనల్ని రాజకీయం చేసే దుస్థితికి తాము, తమ ప్రభుత్వం దిగజారలేదని, కొందరు స్వార్థపరులు తమ స్వప్రయోజనాల కోసమే చిలకలూరిపేటలో 27వ తేదీన జరిగిన (26 అర్ధరాత్రి) రోడ్డు ప్రమాదాన్ని రాజకీయం చేశారని, వారంతా నేడు ఏం సమాధానం చెబుతారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు.

సోమవారం ఆయన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జిల్లాకలెక్టర్ కృతికా శుక్లా, సీపీఐ నేత ఈశ్వరయ్యలతో కలిసి పట్టణ మున్సిపల్ కౌన్సిల్ హాల్లో రోడ్డు ప్రమాద మృతుల కుటుంబసభ్యులకు ప్రభుత్వం నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని అందచేశారు.

ఒక్కోకుటుంబానికి రూ.10 లక్షల చొప్పున మృతుల కుటుంబసభ్యులకు రూ.80 లక్షల నగదు చెక్కుల్ని స్వయంగా అందించిన అనంతరం ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్, సీపీఐ నేత ఈశ్వరయ్య విలేకరులతో మాట్లాడారు.

**మృతుల కుటుంబాల పేదరికంపై స్పందించే ముఖ్యమంత్రి మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం అందించారు.**

రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు నాతోసహా, ఎంపీ లావు, ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి, అధికారులు శక్తివంచన లేకుండా కృషి చేశామని ఎమ్మెల్యే ప్రత్తిపాటి తెలిపారు. దుర్ఘటన జరిగిన తీరు, మృతుల కుటుంబాల పేదరికం, వారి దుస్థితి చూశాక నాతో సహా, అందరం ఎంతో బాధపడ్డామన్నారు. జరిగిన దుర్ఘటనను, మరణించిన దళితులు, వారి కుటుంబాల దుస్థితిని ముఖ్యమంత్రికి తెలియచేయడంతో ఆయన మానవతా దృక్పథంతో స్పందించి, నిన్న ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయం ప్రకటించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం, మంచి, మానవత్వమున్న ముఖ్యమంత్రి ఉండబట్టే నేడు వేలూరు గ్రామ మృతుల కుటుంబాలకు న్యాయం జరిగిందని ప్రత్తిపాటి తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలను ఈ విధంగా ఆదుకున్న దాఖలాలు లేవని ప్రత్తిపాటి చెప్పారు. పేద దళిత కుటుంబాలకు అండగా నిలిచి, సకాలంలో వారిని ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారాలోకేశ్ లకు మృతుల కుటుంబసభ్యులు, నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్తిపాటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**తమ స్వార్థ ప్రయోజనాల కోసం వైసీపీనేతలు దుర్ఘటనపై రాజకీయాలు చేశారు.**

రోడ్డు ప్రమాద దుర్ఘటనను కొందరు తమ స్వార్థ రాజకీయాల కోసం వాడుకోవడానికి ఎంతగానో తాపత్రయపడ్డారని, ఆ క్రమంలో బాధిత కుటుంబ సభ్యుల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు.. క్షతగాత్రులకు అందాల్సిన వైద్యసేవలతో పాటు.. మృతుల కుటుంబాల్ని ఎలా ఆదుకోవాలన్న దానిపై నేను, ఎంపీ లావు, పల్నాడు ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి దృష్టి పెడితే, ఆ స్వార్థపరులు పార్టీలు, కులాల ముసుగులో తమ రాజకీయ ప్రయోజనాలకోసం పాకులాడారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద బాధితులు, మృతుల కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందదని తెలిసినప్పటికీ, ఈ దుర్ఘటనను యంత్రాంగం ప్రత్యేకంగా పరిగణించేలా, మృతుల కుటుంబాలకు న్యాయం చేసేందుకు నేను, ఎంపీ, మంత్రి గొట్టిపాటి అన్నిరకాలుగా ప్రయత్నించామన్నారు. తమ ప్రయత్నాల్లో తాముంటే.. కొందరు కావాలనే తనపై, టీడీపీపై, ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారని, మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే రూ.5 లక్షలే ఇప్పిస్తున్నారని, అదీ కొందరికే ఇస్తున్నారని నానా యాగీ చేశారని ప్రత్తిపాటి తెలిపారు. బహిరంగ ఆరోపణలతో సరిపెట్టకుండా మీడియా, సోషల్ మీడియాలోనూ తప్పుడు ప్రచారం చేయిచారన్నారు. టీడీపీ సానుభూతిపరులకు అందే బీమా సాయాన్ని ప్రభుత్వసాయంగా చిత్రీకరించి, వైసీపీ వారే మృతుల కుటుంబసభ్యుల్ని, స్థానిక ఎం.ఆర్.పీ.ఎస్ నాయకుల్ని తప్పుదోవ పట్టించి మాట్లాడించారని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో వైసీపీనేతల తీరుని ఎప్పటికీ క్షమించబోమని, దుర్ఘటనల్ని రాజకీయం చేసే నీచ దుస్థితికి తాము, తమపార్టీలు ఇంకా దిగజారలేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ప్రజాసేవ, మంచిపాలన కోసం రాజకీయాల్లోకి వచ్చాం గానీ, ఇలాంటి చౌకబారు రాజకీయాల కోసం కాదన్నారు. ప్రమాదాలు, దుర్ఘటనలు జరిగినప్పుడు ఎవరూ పార్టీలు, కులాలు, ప్రాంతాలు చూడరన్న ప్రత్తిపాటి, నీచమైన రాజకీయాలకోసం ప్రజలు తమను గెలిపించలేదన్నారు. ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరి అని ఆనాడు కొందరు మాట్లాడటం అత్యంత భాధాకరమని, వారితో అలా మాట్లాడించిన వైసీపీనేతలు ఇప్పుడేమైపోయారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ప్రమాదం జరిగిన నాడే మృతుల కుటుంబసభ్యుల్ని పరామర్శించి, ప్రభుత్వ సాయం అందినా, అందకపోయినా ఎమ్మెల్యేగా మరణించిన వారి కుటుంబాలకు (ఒక్కో కుటుంబానికి) రూ.2 లక్షల సాయం అందిస్తానని హామీ ఇచ్చినట్టు ప్రత్తిపాటి తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా నిలిచేలా, ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం అందించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తనతో పాటు, ఎంపీ కృష్ణదేవరాయలు తీవ్రంగా ప్రయత్నించారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రభుత్వం తరుపున ఇంకా మరింత సాయం మృతుల కుటుంబాలకు అందాలని తాము మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. 27న జరిగిన దుర్ఘటన లాంటివి నియోజకవర్గంలో మునుపెన్నడూ జరగలేదని, కానీ సున్నితమైన అంశంపై కొందరు చేసిన నీతిమాలిన రాజకీయాల్ని ఈ ప్రభుత్వం ఎంతమాత్రం ఉపేక్షించదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలతో పాటు, వైద్యసేవలు పొందుతున్న క్షతగాత్రులకు అన్నివేళలా అండగా నిలుస్తామని, ప్రభుత్వం తరుపున వారిని ఆదుకుంటామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ప్రమాద బాధితులకు సహాయసహకారాలు అందించడంలో తమ వంతు కృషి చేసిన జిల్లా కలెక్టర్, సీపీఐ, ఎం.ఆర్.పీ.ఎస్ నాయకులు, పోలీస్, రెవెన్యూ, ఆర్ & బీ విభాగాల ప్రధానాధికారులు అందరికీ ఈ సందర్భంగా ప్రత్తిపాటి పేరుపేరునా అభినందనలు తెలియచేశారు. ప్రభుత్వం, యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ఎంత బాధ్యతగా వ్యవహరించామో మృతుల కుటుంబసభ్యులు తెలుసుకోవాలన్నారు.

**రోడ్డుపై కూర్చుంటేనో, ధర్నా చేస్తేనో ప్రభుత్వ సాయం రాలేదని తెలుసుకోండి : ఎంపీ లావు**

రోడ్డు ప్రమాద దుర్ఘటన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేసిందని, ఈనాడు వారికి మేలు కలిగిందంటే దానికి ప్రధాన కారకులు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావేనని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు స్పష్టం చేశారు. జరిగిన దుర్ఘటన తమను ఇప్పటికీ బాధిస్తూనే ఉందని, నేడు మృతుల కుటుంబాలకు అందిన ప్రభుత్వసాయం ఎలా వచ్చిందో ఆలోచించుకోవాలన్నారు. కొందరు తమ స్వప్రయోజానాలకోసం మృతుల కుటుంబసభ్యుల్ని తప్పుదోవ పట్టించారని, వారి చర్యలతో తాము రోడ్లపైకి వస్తేనో, ధర్నాలు చేస్తేనో ప్రభుత్వం ఆర్థిక సాయం అందించనట్టు భ్రమపడవద్దని ఎంపీ లావు సూచించారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు మాట్లాడారని, తమను, ప్రభుత్వాన్ని విమర్శించారని తాము ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా నిలవలేదని, మృతుల కుటుంబాలను ఆదుకోవడం తమ బాధ్యతగా భావించామని లావు స్పష్టం చేశారు. కులం, మతం, ప్రాంతమనే అంశాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగానే బాధిత కుటుంబాలకు తాము అండగా నిలిచామన్నారు.

**గ్రామాల నుంచి నేరుగా జాతీయరహదారిపైకి రావడం వల్లే ఎక్కువ ప్రమాదాలు..**

కొన్నిచోట్ల గ్రామాలకు వెళ్లే మార్గాల నుంచి నేరుగా జాతీయ రహదారిపైకి వస్తున్నారని, అలాంటి వాటిని గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఎంపీ లావు తెలిపారు. నేరుగా జాతీయ రహదారిపైకి రాకుండా యూటర్న్ తీసుకొని వచ్చేలా చూస్తామని, ఈ మార్పులు ప్రజల మంచికోసమేననే వాస్తవాన్ని అందరూ గుర్తించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. కొంచెం దూరం ముందుకెళ్లి తిరిగి వెళితే ఎవరికీ ఎలాంటి నష్టం రాదన్నారు.

**ఎమ్మెల్యే, ఎంపీ కృషి వల్లే మృతుల కుటుంబాలకు ప్రభుత్వ సాయం : కృతికా శుక్లా (పల్నాడు కలెక్టర్)**

" ప్రమాదం జరిగినప్పుడే ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి తమతో మాట్లాడారు. మృతుల కుటుంబాలకు ఎలా న్యాయం చేయాలి, ఆ దిశగా ప్రభుత్వాన్ని ఎలా ఒప్పించాలనే దానిపై నాతో నిత్యం మాట్లాడుతూనే ఉన్నారు. వారి కృషి వల్లే నేడు మృతుల కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేసింది. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరుపున భూమి ఇవ్వాలని అడిగారు. ప్రభుత్వ పథకాలు, నిబంధనల ప్రకారం అర్హులకు అసైన్డ్ భూములు కేటాయిస్తారు. ఈ దుర్ఘటనలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తాం. ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు కృషి వల్లే ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.80 లక్షల ఆర్థిక సాయం అందించింది. జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాల్లో ఎక్కువ శాతం నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయి. బ్లాక్ స్పాట్స్ వద్ద వాహనదారులు తగిన జాగ్రత్తలు పాటించాలి. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న గ్రామాలప్రజలు హైవేపైకి వచ్చేటప్పుడు నిబంధనలు పాటించాల్సిందే." అని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా స్పష్ఠంచేశారు.

**మేం అడగక ముందే ఎమ్మెల్యే, ఎంపీ వేగంగా బాధితులపక్షాన స్పందించారు : ఈశ్వరయ్య (సీపీఐ ప్రధాన కార్యదర్శి)**

రోడ్డు ప్రమాద మృతులు కుటుంబాల్ని ఆదుకోవాలని మేం మా పార్టీ తరుపున అడగకముందే స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు, ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి వేగంగా స్పందించి, సకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచారని సీపీఐ నేత ఈశ్వరయ్య తెలియచేశారు. త్వరితగతిన అధికారులు, ప్రభుత్వంతో మాట్లాడి. పేద దళిత కుటుంబాలకు న్యాయం జరిగేలా కృషి చేశారన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వ అసైన్డ్ భూమిని కేటాయించాలన్న విజ్ఞప్తిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ఈశ్వరయ్య చెప్పారు. దళిత కుటుంబాలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి ఈ సందర్భంగా సీపీఐ తరుపున, మృతుల కుటుంబాల తరపున ఈశ్వరయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

**మృతుల కుటుంబాలకు వ్యక్తిగతంగా రూ.2 లక్షలు ఇస్తానని ఎమ్మెల్యే ఆనాడే చెప్పారు : డీఎస్పీ హనుమంతరావు**

"రోడ్డు ప్రమాద దుర్ఘటన జరిగిన రోజున ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు తమను అప్రమత్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు న్యాయంజరిగేలా చూడాలని పదేపదే ఆదేశించడం జరిగింది. కలెక్టర్ తో మాట్లాడి, ప్రభుత్వం దృష్టికి సమస్య తీవ్రతను తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూద్దామని, లేకుంటే వ్యక్తిగతంగా మృతుల కుటుంబాలకు (ఒక్కో కుటుంబానికి) రూ.2లక్షల సాయం అందిస్తానని ఎమ్మెల్యే ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. ఈ విషయాన్ని మృతుల కుటుంబసభ్యులకు చెప్పమని ఎమ్మెల్యే నాతో స్వయంగా చెప్పారు. ఎస్పీ, కలెక్టర్లు పరిస్థితిని బట్టి వ్యవహరించాలని, బాధితుల విషయంలో ఎలాంటి తొందరపాటుచర్యలకు పాల్పడవద్దని తమకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు." అని డీఎస్పీ హనుమంతరావు తెలిపారు.

## వైసీపీ నాయకత్వంలో రైతులతో దద్దరిల్లిన నంద్యాల జిల్లా కలెక్టరేట్..

- సాగు, తాగునీరు అందించాలని కోరుతూ నంద్యాలలో వైసీపీ ఆధ్వర్యంలో భారీ "చలో కలెక్టరేట్" ఆందోళన విజయవంతం..
- మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి నేతృత్వంలో భారీ ప్రదర్శన.
- శ్రీశైలం జలాశయంలో నీరున్నప్పటికీ రాయలసీమ ప్రాంతానికి సాగు, తాగునీరు విడుదల చేయాలని డిమాండ్.
- రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ రాజకుమారికి వినతి పత్రం అందజేత; 2 లేదా 3 రోజుల్లో నీరు అందిస్తామని కలెక్టర్ హామీ.
- వర్షాభావ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో విఫలమైందని, ప్రత్యామ్నాయ మార్గాలు చూపడంలేదని ఆరోపణ.

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగష్టు 31**

నంద్యాలలో ఉద్రిక్తత... రైతు కంటతడి... సాగునీరు అందక బీళు వారిన పొలాలు! తాగునీటి కోసం అల్లాడుతున్న జనం! ఈ సమస్యలన్నింటిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాలలో కదం తొక్కింది. సాగునీరు, తాగునీరు అందించాలనే డిమాండ్‌తో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన "చలో కలెక్టరేట్" కార్యక్రమం అఖండ స్పందనతో హోరెత్తింది. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి నాయత్వంలో వందలాది మంది రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావడంతో నంద్యాల కలెక్టరేట్ ప్రాంగణం జనసందోహంతో దద్దరిల్లింది. "రైతులకు నీరు ఇవ్వాలి... ప్రజలకు తాగునీరు అందించాలి" అంటూ ఎమ్మెల్సీ ఇసాక్ భాషా, మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, వైసీపీ రాష్ట్ర సీఈసీ మెంబర్ పి పి నాగిరెడ్డి, నంది రైతు సమైక్య అధ్యక్షుడు రామ సుబ్బారెడ్డి, వైసిపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్ రామలింగారెడ్డి, సాయినాథ్ రెడ్డి, రైతులతో కలిసి చేసిన నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. "శ్రీశైలం ప్రాజెక్ట్‌లో నీరు నిల్వ ఉన్నా మన ప్రాంత రైతులకు సాగునీరు ఇవ్వడానికి ఈ కూటమి ప్రభుత్వం ఎందుకు చర్యలు చేపట్టడంలేదు? చెరువులు, కుంటలు ఎండిపోయి, పంటలు బీళ్లువారుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోంది. ప్రభుత్వ పెద్దలు స్పందించకపోవడంతో, అధికారులే రైతుల కన్నీళ్లను చూసి నీటిని విడుదల చేయాలని కోరుతున్నాం. కలెక్టర్ స్పందించి రెండు, మూడు రోజుల్లో నీరు ఇస్తామని హామీ ఇచ్చారు. ఒకవేళ ప్రభుత్వం వైఖరిలో మార్పు రాకపోతే మా పోరాటం మరింత ఉధృతం అవుతుందని శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి హెచ్చరించారు!" ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ శశికళ రెడ్డి, నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు పురుషోత్తం రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, వైసిపి నంద్యాల మండల అధ్యక్షుడు బసవేశ్వర రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిషా, నంద్యాల జిల్లా కమిటీ సభ్యులు, ఎంపీటీసీలు సర్పంచులు నంద్యాల గోస్పాడు మండలాల రైతులు వైసిపి నాయకులు పాల్గొన్నారుఅనంతరం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... వర్షాభావ పరిస్థితుల్లో నీరులేక కరువు తాండవిస్తోందని, అటువంటి పరిస్థితిలో కూటమి ప్రభుత్వంలో ఎటువంటి స్పందన కనిపించలేదని విమర్శించారు. నీటి సమస్యను తీర్చేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను చూపడంలేదన్నారు. రైతులతో కలసి కలెక్టరేట్ ముట్టడి చేసి, ధర్నా చేసి,రస్తారోకో చేసి అనేక విధాల నిరసనలు హోరెత్తిస్తేనే రైతుల సమస్యలు పరిష్కారం కావడంలేదని, ప్రభుత్వం కళ్లు తెరిచేలా లేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో రైతులకు అన్ని రకాలుగా భరోసాగా నిలిచామన్నారు. శ్రీశైలం ప్రాజెక్టలో నీరు నిల్వ ఉన్నాకూడా మన ప్రాంతంలోని రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం ఎందుకు చర్యలు చేపట్టడంలేదో చెప్పాలన్నారు. నీరు లేక చెరువులు, కుంటలు ఎండిపోయామని, పంటలు బీళ్లుబారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ ప్రాంతంలో నీరు ఉన్నా మనకు ఆ నీటిని విడుదల చేయలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ కూటమి ప్రభుత్వం ఉందన్నారు. ఇందతా ప్రభుత్వం అసమర్థతను తెలియజేస్తుందన్నారు. ప్రభుత్వంపై, ప్రభుత్వ పెద్దలపై, మంత్రులపై ఎటువంటి నమ్మకం లేదని కేవలం అధికారులు రైతుల కష్టాలను, కన్నీలను చూసి నీటిని విడుదల చేయాలని కోరారు. వర్షాభావ పరిస్థితుల్లో అధికారులు పంటలు వేయకండని సూచిస్తున్నారని, అయితే రైతులకు ప్రత్యామ్నాయ భరోసా ఇవ్వడం లేదని, పంటల భీమా అమలు చేయడం లేదని, ఆరుతడి పంటలను సాగు చేయాలని అధికారులు చెబుతున్నారని అయితే వాటికి కూడా కనీసం నీరు అందించలేక పోయారన్నారు. సాగునీరు త్రాగు నీరు ఎప్పుడు విడుదల చేస్తారో బహిర్గతంగా చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన సాగునీరు, ప్రజలకు త్రాగు నీరు అందించాలని జిల్లా కలెక్టర్కు తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. రెండు లేదా మూడు రోజుల్లో నీరు అందిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. రైతులను ఆదుకొనేందుకు, రైతుల పక్షాన నిలబడతామని, రైతుల గొంతుక అవుతామని తెలిపారు. రైతుల పక్షాన రైతుల కోసం పార్టీలకు అతీతంగా తమ మద్దతు పలుకుతామని స్పష్టంచేశారు. రైతుల కష్టాలను తీర్చేందుకు ఒక రైతు బిడ్డగా జిల్లా కలెక్టర్ స్పందించి నీటిని విడుదల చేస్తుందన్న ఆశతో ఉన్నామన్నారు. ప్రభుత్వం వైఖరిలో మార్పులేకుంటే, ప్రజల సమస్యలు, రైతుల సమస్యలను పరిష్కరించకుంటే పోరాటాలు ఆగవని, నిరసనలు ఆగవని, మరింత పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతులు, యువత, ఉద్యోగులు ప్రతి ఒక్క వర్గం వారు రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతున్నారని ఇది ప్రభుత్వం నిర్లక్షవైఖరికి నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల ధరలు నియంత్రణ జరగాలంటే రైతన్నలు పంటలు పండిచాలని, పంటల పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొన్నదని విమర్శించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని దగ్గరుండి హాస్పిటల్ కు తరలించిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, ఆగస్టు 31:**

చిలకలూరిపేట పట్టణం నుంచి గణపవరం వైపు వెళ్లే ప్రధాన రహదారిపై మధ్యాహ్నం 12గంటల సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా దారితప్పి వేగంగా దూసుకొచ్చిన గేదెలు క్షతగాత్రుడి వాహనాన్ని బలంగా ఢీకొన్నాయి. ఈ ఆకస్మిక ఘటనతో క్షతగాత్రుడు తీవ్రంగా గాయపడి కిందపడిపోయారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మానవత దృక్పధంతో స్పందించి, బాధితుడికి సహాయంగా నిలిచారు. తన కాన్వాయి లోనికి క్షతగాత్రుడిని ఎక్కించి హుటాహుటిన ఆసుపత్రికి తరలించి, క్షతగాత్రుడికి మెరుగైన చికిత్స అందచేయాలనీ డాక్టర్ తో మాట్లాడిన ప్రత్తిపాటి...


## బ్యాంకింగ్ రంగంలో రవీంద్ర బాబు సేవలు చిరసమ్మరణీయం,.....



**మచిలీపట్నం, పెన్ పవర్ ఆగష్టు 31**

ఆంధ్రాబ్యాంక్ ఎంప్లాయిస్ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ లో 36 సంవత్సరాలు సుదీర్ఘ సేవలు అందించిన రావుల రవీంద్రబాబు చిరస్మరణీయమని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. రవీంద్రబాబు పదవీ విరమణ సందర్భంగా సోమవారం బ్యాంకు ప్రాంగణంలో మేనేజర్ సిబ్బంది కస్టమర్ల సంయుక్త సమావేశంలో ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలాజీ మాట్లాడుతూ రవీంద్రబాబు సుదీర్ఘ పదవీకాలంలో కస్టమర్లకు అందుబాటులో ఉంది కస్టమర్లు మన్ననలు పొందారని అన్నారు. హైదరాబాదు, రాజమండ్రి, మచిలీపట్నం బ్రాంచ్ లలో లో ఆయన అందించిన సేవలు మరువ లేనివని అని అన్నారు. బ్రాంచ్ మేనేజర్ ఎం సోమశేఖర్ మాట్లాడుతూ రవీంద్రబాబు తన పదవీకాలంలో ఉన్న అధికారుల మందనాలు పొందాలని అన్నారు ఎంతో అనుభవం కలిగిన రవీంద్రబాబు పదవీ విరమణ బ్యాంకింగ్ రంగనానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో లంకిశెట్టి హరనాథ్ బాబు బ్యాంకు సిబ్బంది పాలుగున్నారు

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని అనంతపద్మనాభుడికి ప్రత్యేక పూజలు



**మచిలీపట్నం,పెన్ పవర్ ఆగష్టు 31**

జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలోకి తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ తిరువనంతపురంలోని ప్రఖ్యాత శ్రీ అనంతపద్మనాభ స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కేరళ రాష్ట్రంలో ప్రకృతి వైద్యం ద్వారా చికిత్స పొందుతున్న పవన్ కళ్యాణ్ పేరుతో రాధా రంగా మిత్రమండలి ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు, జనసేన పార్టీ నాయకులు బుల్లెట్ ధర్మారావు పూజలు చేయించారు. ఆలయ పూజారులకు పవన్ కళ్యాణ్ పేరును, జనకుల గోత్రం, ఉత్తరాషాఢ నక్షత్ర వివరాలను తెలియజేసి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, పేద ప్రజలకు కులమతాలకు అతీతంగా న్యాయం అందిస్తూ మరింత సేవ చేయాలని కోరుకుంటూ అనంతపద్మనాభ స్వామివారిని ప్రార్థించినట్లు బుల్లెట్ ధర్మారావు తెలిపారు. పవన్ కళ్యాణ్‌కు అనంతపద్మనాభ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏచూరి పోరాటం చిరస్మరణీయం

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ఆగస్టు 31:**

పేదలు, పీడిత వర్గాల గొంతుకగా నిలిచిన సీపీఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి అని సీపీఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు కొనియాడారు. భారత ప్రజాస్వామ్య, లౌకిక విలువల పరిరక్షణకు ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు.

స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో సోమవారం సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో ఏచూరి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు.సభలో నాగరాజు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం తీసుకురావడంలో ఏచూరి కృషి మరువలేనిదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రగతిశీల శక్తులను ఏకం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఏచూరి ఆశయాలు, విలువల రాజకీయాల బాటలో నడవడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, నాయకులు పెనగడం గురవయ్య, రమణయ్య, ధనంజయ, రాధమ్మ, కుమార్, వెంకటేష్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మేకపాటి రాజమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నేతలు..



వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ నెల్లూరు పార్లమెంటు సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి సోమవారం నెల్లూరు పొదలకూరు రోడ్డులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన

**నెల్లూరు పెన్ పవర్ ఆగస్టు 31.**

వైసీపీ శాసనమండలి సభ్యులు మేరీగా మురళీధర్ వైసీపీ రాష్ట్ర సి ఈ సి సభ్యులు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి మాజీ మంత్రివర్యులు, వైసీపీ రాష్ట్ర పాక్ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వైసీపీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మెట్టా రాధాకృష్ణారెడ్డి మేకపాటి రాజమోహన్ రెడ్డిని కలిసి పలు అంశాలపై చర్చించారు

# ఏఎస్ పేటలో మద్యం మత్తులో వీరంగం సృష్టించిన రౌడీ ముఠా.



**ఆత్మకూరు పెన్ పవర్ ఆగస్టు 31.**

కత్తులు కటారులతో ఓ వ్యక్తిపై దౌర్జన్యం.. తప్పించుకుని పరిగెత్తిన సదరు వ్యక్తి..

విషయం తెలుసుకొని చుట్టూ ముట్టిన స్థానికులు యువకులు..యువకులకు కత్తులతో బెదిరింపు..పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని ఇతరుల కోసం గాలింపు.పదిమందిగా వచ్చి గ్రామంలో తిరుగుతున్నట్టు సమాచారం..భయాందోళన గురవుతున్న స్థానికులు...

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 7 రోజులు జైలు శిక్ష




**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగస్టు 31**

మద్యం సేవించి మోటారు వాహనం నడిపిన వ్యక్తికి నంద్యాల స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ న్యాయమూర్తి మద్దెల శ్రీనివాస రెడ్డి ఏడు (07) రోజుల సాధారణ కారాగార శిక్ష విధించారు.

రోడ్డు ప్రమాదాల నుండి ప్రజలను రక్షించేందుకు రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీస్ ఆదేశాలమేరకు నంద్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్.జి. సుబ్రమణ్యం మరియు సిబ్బంది నంద్యాల పట్టణంలోని శ్రీనివాస నగర్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా షేక్ ఫయాజ్ (25), తండ్రి ఎస్. రియాజ్, సాయిబాబా నగర్, నంద్యాల పట్టణం అనే వ్యక్తి మద్యం సేవించి ఆటో వాహనాన్ని నడుపుతుండగా ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు.

అనంతరం అతనిని బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షించగా ఆల్కహాల్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. దీంతో నిందితుడిపై కేసు నమోదు చేసి, న్యాయస్థానంలో హాజరుపరచగా గౌరవ న్యాయమూర్తి ఏడు రోజుల సాధారణ కారాగార శిక్ష విధించారు.

ఈ సందర్భంగా నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆర్.జి. సుబ్రమణ్యం మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాహనదారుల ప్రాణాలతో పాటు ఇతర ప్రయాణికులు, పాదచారుల ప్రాణాలకు కూడా తీవ్ర ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనం నడపవద్దని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

"డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండండి మీ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడండి" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు భారీ బైక్ ర్యాలీ

**- సెప్టెంబర్ 2న శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహణకు సన్నాహాలు**





**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ఆగస్టు 31:**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 2న శ్రీకాళహస్తిలో నిర్వహించనున్న భారీ బైక్ ర్యాలీకి అనుమతి మంజూరు చేయాలని కోరుతూ శ్రీకాళహస్తి డీఎస్పీని జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బైక్ ర్యాలీని విజయవంతంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు సమన్వయంతో పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.జనసేనాని జన్మదిన వేడుకలకు శ్రీకాళహస్తిలో సందడి నెలకొల్పేలా భారీ బైక్ ర్యాలీ నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నాయి.

**మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన**

# వక్ఫ్ ట్రిబ్యునల్ సభ్యులు మౌలానా మహమ్మద్ హుస్సేన్ అహ్మద్

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగస్టు 31**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ ట్రిబ్యునల్ (ఏపీ స్టేట్ వాక్ఫ్ ట్రిబ్యునల్) సభ్యులుగా మౌలానా మహమ్మద్ హుస్సేన్ అహ్మద్ నియామక ఉత్తర్వులు అందుకున్న సందర్భంగా, నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో (జీవో.ఆర్.టీ.నెంబర్ . 107) ప్రకారం వక్ఫ్ ట్రిబ్యునల్ సభ్యులుగా నియమితులైన మౌలానా మహమ్మద్ హుస్సేన్ అహ్మద్ మంత్రి ఫరూక్ కి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినందుకు ప్రభుత్వానికి, మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వక్ఫ్ ఆస్తుల పరిరక్షణలో మరియు వివాదాల పరిష్కారంలో న్యాయబద్ధంగా వ్యవహరిస్తూ పేద, మైనార్టీ వర్గాల సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ సుబ్లి, కర్నూల్ గవర్నమెంట్ కాజీ సలాం మౌలానా, చాబోలు ఇలియాస్, మునియార్ ఖలీల్, మిద్దె హుస్సేన్, అస్మద్దీన్ మరియు పలువురు ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కరువు కష్టాలను తుడిచేసిన సీబీఎన్ కార్యదక్షత!

**- వెలిగొండతో పశ్చిమ ప్రకాశం ప్రజల కల సాకారం మిన్నల్ రవి, డా.యం. ఉమేష్ రావు**

శ్రీకాళహస్తి , పెన్ పవర్, ఆగస్టు 31:

దశాబ్దాలుగా తీవ్ర వర్షాభావంతో కరువు కష్టాలు ఎదుర్కొంటున్న పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజలకు వెలిగొండ ప్రాజెక్టు ఒక వరప్రదాయినిగా మారిందని వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, కార్యదక్షత, పట్టుదలతో మూడు దశాబ్దాల కలను సాకారం చేశారని పేర్కొన్నారు.

1996లో ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టిన అనంతరం స్వయంగా శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టును మూడు దశాబ్దాల తర్వాత ప్రారంభించడం ఆయన సంకల్పబలానికి నిదర్శనమన్నారు. రూ.10 వేల కోట్లకు పైగా వ్యయంతో, సుమారు 53 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు పశ్చిమ ప్రకాశం ప్రాంత అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు.

వెలిగొండ ద్వారా 4,47,300 ఎకరాలకు సాగునీరు, 30 గ్రామాల్లోని సుమారు 23 లక్షల మంది ప్రజలకు తాగునీరు





అందనున్నాయని పేర్కొన్నారు. రూ.768 కోట్ల పరిహారం పంపిణీ చేసి, వేలాది ఎకరాల భూమిని సేకరించి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడం ఎన్డీయే ప్రభుత్వ పట్టుదలకు నిదర్శనమన్నారు.

గతంలో నిలిచిపోయిన 18.8 కిలోమీటర్ల జంట సొరంగాలు, 21.8 కిలోమీటర్ల ఫీడర్ కాలువల పనులను వేగంగా పూర్తి చేయడంలో ప్రభుత్వం చూపిన చొరవ అభినందనీయమని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టుతో కరువు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించి రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్న చంద్రబాబు నాయుడు నాయకత్వానికి ప్రజలు జేజేలు పలుకుతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీమాల భాస్కర్, డి.వి. నారాయణ, కోట చంద్రశేఖర్, చిల్లకూరు మణి, పూల శేఖర్, శంకరయ్య, గంగనపల్లి రమేష్, సులేమాన్, బీమాల చంద్రబాబు, గోపీ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో ఆత్మీయంగా పాల్గొన్న దండి నరేంద్ర






జనసేన పార్టీ కార్యకర్తలను పలకరించి ఉత్సాహపరిచారు.ప్రజల కుటుంబ వేడుకల్లో భాగస్వామ్యం కావడం ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని దండి నరేంద్ర పేర్కొన్నారు.

- నూతన వధూవరులకు శుభాకాంక్షలు.. కుటుంబ సభ్యులతో ఆత్మీయ ముచ్చట్లు
- వధూవరుల వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్ష

**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,ఆగస్టు 31:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన పలు వివాహ, రిసెప్షన్ వేడుకల్లో జనసేన పార్టీ నాయకుడు దండి నరేంద్ర పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. రామానుజపల్లి, శ్రీకాళహస్తి, వెంకటగిరి, ఎర్రగుడిపాడు ప్రాంతాల్లో జరిగిన వేడుకలకు కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరై వధూవరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన దంపతుల జీవితం ప్రేమ, అన్యోన్యత, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. వధూవరుల కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి ఆనందంలో భాగస్వామ్యమయ్యారు. అలాగే ఎన్డీఏ కూటమి నాయకులు,



# అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటిన నంద్యాల విద్యార్థిని జగదీశ్వరి

-అభినందించిన రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్
- భూటాన్‌లో జరిగిన 'ఇంటర్నేషనల్ గోల్ షాట్ బాల్ ఛాంపియన్‌షిప్' విజేతగా నిలిచిన జగదీశ్వరి
- పెసరాయి గ్రామానికి చెందిన బాలిక ప్రతిభను ప్రశంసించిన మంత్రి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగస్టు 31**

అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్న గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించడం గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు.భూటాన్‌లోని సామ్‌ద్రప్ జోంగ్ఖార్ వేదికగా ఆగస్టు 24 నుంచి 27 వరకు నిర్వహించిన 'ఇండియా వర్సెస్ భూటాన్ యు -15 ఇంటర్నేషనల్ గోల్ షాట్ బాల్ ఛాంపియన్‌షిప్'లో భారత జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించి విజేతగా నిలిచిన విద్యార్థిని జగదీశ్వరి, సోమవారం నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. పెసరాయి గ్రామానికి చెందిన సి. నాగేశ్వరరావు కుమార్తె అయిన జగదీశ్వరి, ప్రస్తుతం నంద్యాల నెరవాడలోని మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి దేశానికి, జిల్లాకు మంచి పేరు తెచ్చిపెట్టిన జగదీశ్వరిని మంత్రి ఫరూక్ శాలువాతో సత్కరించి, సర్టిఫికెట్‌ను అందించి హృదయపూర్వక






అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ క్రీడల్లో పట్టుదల, నిరంతర సాధన ఉంటే అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించవచ్చని జగదీశ్వరి నిరూపించిందన్నారు. ప్రభుత్వం క్రీడలకు, గ్రామీణ ప్రతిభకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులో జగదీశ్వరి మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోవింద్ నాయుడు, బోయ రామకృష్ణ, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఆర్ఎంపి శివ, సంజీవ కుమార్ మరియు వాల్మీకి సంఘం ప్రతినిధులు మరియు బాలిక కుటుంబ సభ్యులు, పాఠశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే బస్సు...

**విజయవాడ, ఆగస్టు 31, పెన్ పవర్:** ప్రయాణికుల కోసం ఏపీఎస్ఆర్టీసీ మరో సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టనుంది. ఇంటి వద్దే పికప్ సౌకర్యం కల్పించే ఆలోచన చేస్తోంది. పదిమందికిపైగా బల్క్ బుకింగ్ చేసుకుంటే వారి ఇంటి వద్దకే బస్సును పంపించే ఆలోచన చేస్తోంది. అయితే దూరప్రాంతాలకు వెళ్లే హైయ్యండ్ బస్సు సర్వీసులలోనే ఈ విధానం అమలు చేయనున్నారు. అది కూడా విజయవాడ నగర పరిధిలో మాత్రమే ఈ విధానం అమలు చేసేందుకు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు.ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ఏపీఎస్ఆర్టీసీ ఎప్పటికప్పుడు కొత్త చర్యలు చేపడుతూ వస్తోంది. ప్రయాణికుల ఆదరణ చూరగొనేందుకు కొత్త ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే విజయవాడ రీజియన్ ఆర్టీసీ అధికారులు ఓ సరికొత్త విధానాన్ని అనుసరించనున్నారు. ప్రయాణికుల ఇంటి వద్దకే బస్సు పికప్ సదుపాయాన్ని కల్పించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. అయితే ఇవి కేవలం కొన్ని బస్సులకే అమలు చేయనున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ అగ్రశ్రేణి బస్సులలో పదిమందికి పైగా ప్రయాణికులు తమ టికెట్లను బల్క్‌గా బుక్ చేసుకుంటే.. ఆర్టీసీ అధికారులు ఇంటి వద్దకే పికప్ కోసం బస్సును పంపించే ఆలోచన చేస్తున్నారు.మరోవైపు ఏపీఎస్ఆర్టీసీకి చెందిన సూపర్ లగ్జరీ, ఏసీ, స్లీపర్ వంటి బస్సులు దూరప్రాంతాలకు సేవలు అందిస్తుంటాయి. ఈ బస్సులలో ప్రయాణించేందుకు మనమంతా ముందుగానే టికెట్లు బుక్ చేసుకుంటూ ఉంటాయి. అందులో నిర్దేశించిన సమయానికి బస్టాండ్ వద్దకు చేరుకుంటూ ఉంటాం. అయితే లగేజీ ఎక్కువగా ఉన్న సమయంలో బస్సులు ఆగే చోటకు చేరుకోవడం ఒక్కొక్కసారి ఇబ్బందిగా మారుతూ ఉంటుంది. ఇలాంటి ఇబ్బందులకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు ఈ ఇంటి వద్దే బస్ పికప్ ఆలోచన చేస్తున్నారు. ప్రయాణికులు బల్క్‌గా టికెట్లు బుక్ చేసుకున్న సమయంలో.. వారిని ఇంటి వద్ద నుంచే పికప్ చేసుకునే సౌకర్యం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు.అయితే రాష్ట్రవ్యాప్తంగా కాకుండా తొలుత ప్రయోగాత్మకంగా విజయవాడ నగర పరిధిలోనే ఈ ఇంటి వద్దే పికప్ విధానాన్ని అమలు చేయాలని ఏపీఎస్ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా హైయ్యండ్ శ్రేణిలో ఉన్న అన్ని ఏపీఎస్ఆర్టీసీ బస్సులను ప్రయాణికుల ఇళ్ల వద్దకు పంపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఎవరైతే పదికి పైగా బల్క్‌గా టికెట్లు బుక్ చేసుకుంటారో ఆ ప్రయాణికులు.. తమ బుకింగ్ సమాచారాన్ని ముందుగా ఆర్టీసీ అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. ఇక ఈ విధానాన్ని అమలు చేసేందుకు గానూ త్వరలోనే కొత్త వ్యవస్థను అమల్లోకి తెచ్చేందుకు విజయవాడ ఏపీఎస్ఆర్టీసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఏపీలో స్థానిక ఎన్నికలు.. చంద్రబాబు బాటలో జగన్!

**కడప ఆగస్టు 31, పెన్ పవర్:** వైయస్ జగన్మోహన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక ప్రకటన చేశారు. ఒకవేళ ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే అటువంటి చోట నియోజకవర్గ ఇన్చార్జి లకు టికెట్లు ఇవ్వనని తేల్చి చెప్పారు. కానీ ఈ ప్రకటన వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు అర్థం అవుతోంది. కచ్చితంగా ఈ ప్రకటనతో తెలుగుదేశం కూటమి ముందుగానే పావులు కదుపుతుంది. ముందుగా పులివెందుల నియోజకవర్గం పైనే ఫోకస్ పెడుతుంది. గత ఏడాది పులివెందుల జడ్పిటిసి స్థానం ఏ విధంగా పట్టుబట్టి గెలిచిందో.. కచ్చితంగా పులివెందుల మునిసిపాలిటీని సైతం అలాగే కైవసం చేసుకుంటుంది. ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో ఒకరు మున్సిపల్ అభ్యర్థిగా వైసీపీ తరఫున బరిలో నిలుస్తారు. కానీ ఆ పార్టీకి కౌన్సిలర్ల అభ్యర్థులు మాత్రం దొరకరు. అంతలా ఉంటుంది టిడిపి వేట అక్కడ. ఇప్పటికే టిడిపి బృందం ఒకటి పులివెందులలో వాలిపోయింది. వారు వార్డుల్లో ఏకగ్రీవాలకు అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయిపులివెందులలో ఏకగ్రీవాలు జరిగితే మాత్రం జగన్మోహన్ రెడ్డి నుంచి మరో ప్రకటన వచ్చే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ఏకపక్షంగా గెలిచి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్థానం దక్కకపోతే మాత్రం జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా డిఫెన్స్ లో పడతారు. అయితే కీలక కూటమి నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో చాలా మున్సిపాలిటీలు ఏకగ్రీవాలు జరుగుతాయి. అది జగన్మోహన్ రెడ్డికి కూడా తెలుసు. ఒకవేళ ఏకగ్రీవాలు జరిగి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ ఓటమి ఎదురైతే.. జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా స్థానిక ఎన్నికలను బహిష్కరిస్తారు. ఇది జరిగే పని అంటూ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. 2021లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ఆ సమయంలో ముందుగా పంచాయితీల ఎన్నికలు జరిగాయి. తరువాత మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. కుప్పం నియోజకవర్గంలో అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మొత్తం మోహరించింది. ఎలాగైనా మున్సిపాలిటీ ని కైవసం చేసుకోవాలని చూసింది. అయినా సరే టిడిపి శ్రేణులు ప్రతిఘటించాయి. కానీ ఫలితం లేకపోయింది. పరిమిత వార్డులకే టిడిపి పరిమితం అయింది. అంతకుముందు పంచాయతీ ఎన్నికల్లో సైతం ప్రలోభాలతో, భయపెట్టి మరి వైసీపీ సానుభూతిపరులు గెలిచారు. కేవలం కుప్పం ఫలితాలతో చంద్రబాబు ఆలోచనలో పడ్డారు. అందుకే తరువాత వచ్చిన మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలను బహిష్కరించారు చంద్రబాబు. ఇప్పుడు కూడా మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీకి అదే పరిస్థితి ఎదురైన మరుక్షణం.. తరువాత ఆ రెండు స్థానిక ఎన్నికలను జగన్మోహన్ రెడ్డి బహిష్కరిస్తారు. ఇది ఒక వ్యూహం అని తెలుస్తోంది. స్థానిక ఎన్నికలు బహిష్కరించిన చంద్రబాబు స్ట్రాటజీ అప్పట్లో చాలా విమర్శలకు తావిచ్చింది. కానీ సార్వత్రిక ఎన్నికల నాటికి ఆ ప్రయోగమే ఫలించింది. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి సైతం అదే ఫార్ములాను అనుసరించనున్నారు.

## జొన్నగిరిలో వజ్రాల వేట

**కర్నూలు ఆగస్టు 31, పెన్ పవర్:** కర్నూలు జిల్లాలోని జొన్నగిరి ప్రాంతం వజ్రాల వేటకు ప్రసిద్ధి. వర్షాకాలం వచ్చిందంటే చాలు.. ఇక్కడి ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన వారు వజ్రాల కోసం పొలాలు, పరిసర ప్రాంతాల్లో వెతుకులాట ప్రారంభిస్తారు. ముఖ్యంగా భారీ వర్షాలు కురిసిన తర్వాత నేలపైకి కొట్టుకొచ్చే రాళ్లు, ఖనిజాల్లో వజ్రాలు దొరికే అవకాశం ఉందన్న నమ్మకంతో చాలామంది ఈ వేటకు వస్తుంటారు.జొన్నగిరి ప్రాంతంలో వర్షం కురిసిన తర్వాత పొలాల్లోని మట్టి కొట్టుకుపోయి, భూమి లోపలి పొరల్లో ఉన్న రాళ్లు బయటపడతాయి. దీంతో వజ్రాల కోసం వెతికేవారికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని స్థానికులు చెబుతుంటారు. వర్షం తగ్గిన వెంటనే కొందరు స్థానికులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు పొలాల్లోకి వెళ్లి నేలను జల్లెడ పడతారు. మెరుస్తున్న రాళ్లు కనిపిస్తే వాటిని సేకరించి పరీక్షించుకుంటారు. జొన్నగిరి ప్రాంతంలో గతంలో వజ్రాలు లభించాయన్న వార్తలు తరచూ వెలువడ్డాయి. కొందరికి విలువైన రాళ్లు దొరికాయని ప్రచారం జరగడంతో వర్షాకాలంలో వజ్రాల వేటపై ఆసక్తి మరింత పెరుగుతోంది. అయితే ప్రతి మెరిసే రాయి వజ్రం కాదని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా కనిపించే కొన్ని ఖనిజాలు కూడా వజ్రాల మాదిరిగా మెరుస్తుంటాయి. నిజంగా వజ్రమా కాదా అనేది నిపుణుల పరీక్షల ద్వారానే నిర్ధారించాల్సి ఉంటుంది.వజ్రం దొరికితే ఒక్కసారిగా తమ జీవితాలు మారిపోతాయన్న ఆశతో కొందరు వర్షం పడిన ప్రతిసారీ పొలాల్లోకి వెళ్తుంటారు. గంటల తరబడి నేలను పరిశీలిస్తూ రాళ్లను ఏరుకుంటారు. వర్షాకాలంలో జొన్నగిరి ప్రాంతంలో కనిపించే ఈ దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అయితే వజ్రాల వేటకు వెళ్లేవారు స్థానిక నిబంధనలు, భూమి యజమానుల అనుమతులు, భద్రతా అంశాలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. వర్షం పడితే జొన్నగిరిలో మొదలయ్యే ఈ వజ్రాల వేట.. అదృష్టాన్ని పరీక్షించుకునే ప్రయత్నంగా మారుతోంది.

## 25 ఇండస్ట్రియల్ పార్క్‌లకు లైన్ క్లియర్

**అనంతపురం ఆగస్టు 31, పెన్ పవర్:** కేంద్రం భవ్య పథకం కింద దేశవ్యాప్తంగా పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయాలని సంకల్పించింది. ఇందులో భాగంగా తొలి దశలో దేశవ్యాప్తంగా 20 పార్కుల అభివృద్ధికి దరఖాస్తులు ఆహ్వానించగా ఏపీఐఐసీ ఆరింటికి ప్రతిపాదనలు పలికింది. అయితే రెండు పార్కులకు మాత్రమే కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. దాంతో రెండో దశలో 16 చోట్ల పార్కుల అభివృద్ధికి వీలుగా ఏపీఐఐసీ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ 22తో పాటు మరో మూడు పార్కులను కూడా అభివృద్ధి చేయాలని భావిస్తోంది. దాని కోసమే ఇప్పుడు 25 పార్కులకు 20 ఎకరాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం సేకరించింది.కూటమి ప్రభుత్వం పాలనలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త కళ సంతరించుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలైనా, కేంద్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలైనా.. అభివృద్ధి చర్యలైనా ఆంధ్రప్రదేశ్ వరకూ వస్తున్నాయి. ఏపీలోని అధికారిక కూటమి ప్రభుత్వంలో బీజేపీ కూడా భాగస్వామ్యం కావడంతో దేశ వ్యాప్తంగా భవ్య పథకం కింద అభివృద్ధి చేస్తున్న పారిశ్రామిక పార్కుల్లో ఏపీకి కూడా అవకాశం కల్పించారు.రాష్ట్రంలో 25 భారీ పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయాలని ఏపీఐఐసీ సంకల్పించింది. మౌలిక సదుపాయాల కల్పనకు వివిధ పథకాల కింద కేంద్ర నిధులను వినియోగించుకోవాలని భావిస్తోంది. భవ్య కింద 22 పార్కులను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ 22తో పాటు రాష్ట్రంలో ఏర్పాటయ్యే భారీ ప్రాజెక్టులకు అనుసంధానంగా శ్రీకాకుళం, శ్రీసత్యసాయి, అనకాపల్లి జిల్లాల్లో కొత్తగా పారిశ్రామిక పార్కులు అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. దీని కోసం ఇప్పటికే 12 వేల ఎకరాలు సేకరించింది. కొత్తగా జాబితాలో చేరిన మూడు పార్క్‌ల కోసం మరో 8 వేల ఎకరాల సేకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది.భవ్య పథకం కింద రూ. 33,600 కోట్లతో దేశ వ్యాప్తంగా వంద పార్కులు అభివృద్ధి చేయాలన్నది కేంద్రం ప్రతిపాదన. ఇందులో మొదటగా 20 పార్కుల అభివృద్ధికి దరఖాస్తులు ఆహ్వానించగా.. రాష్ట్రం నుంచి ఆరింటికి ఏపీఐఐసీ ప్రతిపాదనలు పంపింది. అందులో కేవలం రెండింటికి మాత్రం కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. రెండో దశలో 80 పార్కుల కోసం కేంద్రం దరఖాస్తులు ఆహ్వానించగా.. ఈ సారి 16 చోట్ల పార్కుల అభివృద్ధికి వీలుగా ఏపీఐఐసీ ప్రతిపాదనలు సిద్ధం చేసింది.ప్రస్తుతానికి పారిశ్రామిక పార్కుల్లో మౌలిక సదుపాయాల కోసం ఎకరాకు రూ. కోటి చొప్పున కేంద్రం గ్రాంటుగా ఇస్తుంది. ఈ పథకం కింద పార్కుల అభివృద్ధికి 90 శాతం భూములు సేకరించాలన్న నిబంధన ఉండటంతో ఇప్పటికే ఏపీఐఐసీ 22 పార్కులకు 12 వేల ఎకరాలను సేకరించింది. ఈ 22తో పాటు మరో మూడు పార్కుల అభివృద్ధికి కూడా ఏపీఐఐసీ ప్రతిపాదనలు రూపొందించడం విశేషం. శ్రీకాకుళం జిల్లా మూలపేట, శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి, అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేయనున్న మూడు పార్క్‌ల ద్వారా మరో 8 వేల ఎకరాలను పారిశ్రామిక అవసరాల కోసం అందుబాటులోకి తేవాలని ఏపీఐఐసీ భావిస్తోంది.

## గుడివాడ వైసీపీలో గడబిడ.. మాజీ మంత్రి కొడాలిపైనే ఆశ!

**హైదరాబాద్ పెన్ పవర్:** స్థానిక ఎన్నికలు సమీపిస్తుండటంతో ఏపీ రాజకీయాలు హీటెక్కుతున్నాయి. ప్రధానంగా రాష్ట్రంలో కొన్ని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికలు ఉత్కంఠకు దారితీస్తున్నాయి. స్థానిక ఎన్నికల్లో వచ్చే ఫలితాలు కూటమి ప్రభుత్వానికి రెఫరెండంగా పరిగణించే పరిస్థితులు ఉండగా, వచ్చే ఎన్నికల నాటికి నిలదొక్కుకోవాలంటే ఈ ఎన్నికల్లో తప్పక విజయం సాధించాల్సిన పరిస్థితిలో విపక్షం వైసీపీ ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీలోని ముఖ్యనేతలకు చెందిన నియోజకవర్గాల్లో ఎన్నికలు ఎలా ఉంటాయనేది తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి సొంత నియోజకవర్గంపై దృష్టిపెట్టిన అధికార టీడీపీ 'వైనాట్ పులివెందుల' అంటూ గర్జిస్తుంది. ఇక వైసీపీలో జగన్ తర్వాత టీడీపీ మెయిన్ టార్గెట్‌గా ఉన్న మాజీ మంత్రి కొడాలిని కూడా దెబ్బతీయాలనే వ్యూహంతో ఆయన సొంత నియోజకవర్గం గుడివాడపైనా పక్కా వ్యూహరచన చేస్తున్నట్లు చెబుతున్నారు.



వైసీపీ హయాంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గుడివాడ మున్సిపాలిటీని ఆ పార్టీ సునాయాశంగా దక్కించుకుంది. మొత్తం 31 వార్డులు ఉండగా, అన్ని స్థానాల్లోనూ వైసీపీ అభ్యర్థులే గెలుపొందారు. ఇటువంటి బలమైన పట్టు ఉన్న మున్సిపాలిటీని నిలబెట్టుకోవడం ఇప్పుడు వైసీపీకి అత్యంత ప్రధానంగా చెబుతున్నారు. అయితే క్షేత్రస్థాయి పరిస్థితులు అనేక సవాళ్లు విసుతున్నాయని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా వైసీపీ ఇంచార్జి, మాజీ మంత్రి కొడాలి నాని స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో కేడర్ డీలా పడుతోందని అంటున్నారు. రెండేళ్లుగా ఆయన ఎక్కువగా హైదరాబాదులోనే ఉంటున్నారు. అప్పుడప్పుడు వచ్చి వెళుతున్నా, బలమైన ప్రభుత్వంతో ఢీకొట్టడం కేడర్ కు అంత ఈజీ ఏమీ కాదని అంటున్నారు.
ఈ పరిస్థితుల్లో గుడివాడ మున్సిపాలిటీపై వైసీపీ శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోందని అంటున్నారు. మాజీ మంత్రి కొడాలి అందుబాటులో ఉంటే కూటమి ప్రభుత్వాన్ని ఎదిరించగలమని పార్టీ శ్రేణులు చెబుతున్నారు. అయితే కొడాలి ఎన్నికల ముందు వచ్చి ప్రచారం చేస్తామంటే ఫలితం ఉండదని తేల్చిచెబుతున్నారు. దీంతో గుడివాడ భారం అంతా మాజీ మంత్రి కొడాలి భుజాలపై మోపుతున్న పరిస్థితి ఉందని అంటున్నారు. నిజానికి గుడివాడలో రెండు దశాబ్దాలుగా కొడాలి నాని పోటీ చేశారు. గత ఎన్నికల్లో ఆయన తొలిసారిగా ఓడిపోయారు. పట్టణంలో వ్యక్తిగత ఇమేజ్ ఉండటంతో వైసీపీ గట్టి పోటీ ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయని అంటున్నారు. అయితే కొడాలి తక్షణం హైదరాబాద్ వదిలి వస్తేనే ఈ పోటీ ఇవ్వగలిగే పరిస్థితిలో వైసీపీ ఉంటుందనే అంచనాలు వేస్తున్నారు.మరోవైపు మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు టీడీపీలో ఉండటం కూడా వైసీపీకి ఆందోళన కలిగిస్తోందని చెబుతున్నారు. ఒకప్పుడు మాజీ మంత్రి కొడాలి సన్నిహితుడిగా పట్టణంలో రాజకీయాలను యలవర్తి చక్కబెట్టేవారని, కొడాలి లేకున్నా ఆయన తన ప్రతిభతో పార్టీని నడిపించేవారని అంటున్నారు. అయితే ఇప్పుడు ఆయన టీడీపీ తరపున గట్టిగా పనిచేయడం, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూడా టీడీపీ కేడర్ కు వెన్నుదన్నుగా నిలుస్తూ మున్సిపాలిటీపై పసుపు జెండా ఎగరేసేలా వ్యూహాలు రచిస్తుండటంతో వైసీపీ కేడర్ వెనక్కి తగ్గాల్సివస్తోందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఏదిఏమైనా కీలకమైన గుడివాడలో వైసీపీ పూర్వవైభం సాధించాలంటే మున్సిపల్ ఎన్నికల్లో మాజీ మంత్రి కొడాలి చూసే తెగువే ప్రధాన పోషిస్తుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## మూడు మేయర్ సీట్లపై కమలం పార్టీకి పట్టు..




**విశాఖపట్టణం, ఆగస్టు 31, పెన్ పవర్:** ఇటు టీడీపీ. ఇటు జనసేన. కూటమిలోని ఈ రెండు పార్టీలు.. స్థానిక ఎన్నికలపై ఎవరి లెక్కల్లో వారు బిజీగా ఉన్నారు. బీజేపీ కూడా సైలెంట్‌గా ఉంటూనే పకడ్బందీ ప్లానింగ్స్ చేస్తోందట. కార్పొరేషన్ ఎన్నికల్లో డైరెక్ట్ ఫైట్‌ను దృష్టిలో పెట్టుకొని వ్యూహాలకు పదును పెడుతోందట కమలం పార్టీ. విశాఖ మేయర్ పీఠంపై బీజేపీ స్పెషల్ ఫోకస్ పెట్టిందట. ఏపీ నగర పాలక సంస్థల్లో గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అతిపెద్దది. 125 డివిజన్ల డీలిమిటేషన్ ప్రాసెస్ కూడా జరగబోతోంది. విశాఖ జిల్లాతో పాటు అనకాపల్లి జిల్లాలో విస్తరించి ఉంది. అందుకే ఇక్కడ మేయర్ పీఠం అంటే దాదాపు క్యాబినెట్ మంత్రితో సమానం అన్నట్లుగా భావిస్తున్నారు.ఆంధ్ర ప్రదేశ్ వార్తలుఏడాదికి ఐదారు వేల కోట్ల బడ్జెట్ ఉండే గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పీఠం అంటే చాలా పెద్ద పదవి అనే చెప్పొచ్చు. ప్రత్యక్ష ఎన్నికలు జరగబోతుండటంతో తమ పార్టీ అభ్యర్థిని రంగంలోకి దించాలని మూడు పార్టీలు ఆశిస్తున్నాయి. బీజేపీ ఈ మేయర్ పీఠాన్ని తమకు విడిచి పెట్టాలని కోరాలని డిసైడ్ అయిందట.1979లో కాంగ్రెస్ పార్టీతో పోటీపడి మరీ ప్రత్యక్ష ఎన్నికల్లో మేయర్ పీఠాన్ని సొంతం చేసుకుంది బీజేపీ. అప్పుడు జనసంఘ్ రూపంలో ఉన్న బీజేపీ.. తొలిసారి విశాఖ మేయర్ అభ్యర్థిని గెలిపించుకొని హిస్టరీ క్రియేట్ చేసింది. ఇప్పటికీ విశాఖ నగరంలో బీజేపీకి మంచి పట్టు ఉన్నట్లు చెబుతుంటారు. మొన్నటి ఎన్నికల్లో విశాఖ ఎంపీ సీటు బీజేపీకి ఇస్తారని ప్రచారం నడిచింది. కాని పొత్తుల్లో భాగంగా పక్కనున్న అనకాపల్లి స్థానం బీజేపీకి దక్కగా.. అక్కడి నుంచి కమలం పార్టీ ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్ గెలిచారు. విశాఖ గ్రేటర్ పరిధి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా కొంత విస్తరించి ఉంటుంది. దీంతో తమకు గ్రేటర్ పీఠం ఇస్తే ఈజీగా గెలుచుకోవచ్చనే అంచనాల్లో ఉందట కమలం పార్టీ. సేమ్‌టైమ్ గత ఎన్నికల్లో తమకు విశాఖ ఎంపీ సీటు ఇవ్వకపోవడంతో.. ఇప్పుడు మేయర్ పీఠం అయినా వదిలేయాలని రిక్వెస్ట్ చేస్తున్నారు బీజేపీ నేతలు.విశాఖ మేయర్ సీటుతో పాటు.. విజయవాడ, తిరుపతి నగర పాలక సంస్థలపై కూడా బీజేపీ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గ్రేటర్ విశాఖ పరిధిలో బీజేపీకి ఓ ఎమ్మెల్యే, మరో ఎంపీ ఉన్నారు. 2014లో కూడా విశాఖ ఎంపీ సీటును బీజేపీ గెలిచింది. దీంతో తమకు పట్టున్న చోట మేయర్ సీటు దక్కించుకొని.. ఇంకా బలం పెంచుకునే ప్లాన్‌లో ఉన్నారట కమలనాథులు. ఇక గత ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సీటును గెలుచుకున్న బీజేపీ.. బెజవాడ మేయర్ సీటుకోసం పట్టుబట్టేందుకు రెడీ అవుతోందట. తిరుపతి మేయర్ స్థానం కూడా తమకే ఇవ్వాలని కోరబోతోందట. కూటమి పెద్దల భేటీలో తమ వాదనను బలంగా వినిపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. స్టేట్ మొత్తంలో అర్బన్ ఏరియాల్లో తమ ప్రాతినిధ్యాన్ని మరింత పెంచుకోవాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్ పదవుల్లో పార్టీకి తగిన ప్రాధాన్యం దక్కేలా సీట్ల సర్దుబాట్లపై దృష్టి పెట్టాలని బీజేపీ డిసైడ్ అయిందట.రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 88 మున్సిపాలిటీలు, 18 నగర పంచాయతీలు ఉన్నాయి. వీటిలో మేయర్, మున్సిపల్ ఛైర్మన్ పదవుల పంపకంపై ఇప్పటి నుంచే రాజకీయ చర్చలు మొదలైనట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా విశాఖతో పాటు విజయవాడ, తిరుపతి నగరాలు రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మికంగా కీలకమైనవి కావడంతో ఇక్కడ మేయర్ పీఠాలను దక్కించుకుంటే పార్టీకి సంస్థాగతంగా, రాజకీయంగా మరింత ప్రయోజనం ఉంటుందని బీజేపీ అంచనా వేస్తోందట.పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు, స్థానిక బలాబలాలు వంటి సమీకరణలు మేయర్ అభ్యర్థుల ఎంపికలో కీలకంగా మారే అవకాశం ఉంది. ఉత్తరాంధ్రలో తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని బీజేపీ నేతలు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌పై ఒత్తిడి తెస్తున్నారట. అసెంబ్లీ ఎన్నికల్లో సర్దుబాట్ల కోసం ఫాలో అయిన విధానం కాకుండా.. ఇప్పుడు స్థానికంగా పార్టీల బలం, అభ్యర్థుల సామర్థ్యం, వార్డుల వారీగా సమీకరణాలను లెక్కలులోకి తీసుకోవాల్సి ఉంటుంది. విశాఖ, విజయవాడ, తిరుపతి మేయర్ పీఠాల కోసం బీజేపీ పట్టుబడితే.. కూటమిలోని టీడీపీ, జనసేన నుంచి స్పందన ఎలా ఉంటుందో.. కమలం పార్టీ ఆశించినట్లు మేయర్ సీట్లు దక్కుతాయో లేదో చూడాలి మరి.

# 15 ఏళ్లకే సంచలనం.. దులీప్ ట్రోఫీలో 57 ఏళ్ల రికార్డు బద్దలుకొట్టిన వైభవ్ సూర్యవంశీ

## 15 ఏళ్ల 175 రోజులకే హాఫ్ సెంచరీ సాధించి చరిత్ర సృష్టించిన యువ బ్యాటర్

## సెంట్రల్ జోన్‌పై కేవలం 42 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి

## గత మ్యాచ్‌లో బౌలర్‌గా రాణించిన యువ సంచలనం

## తాజా మ్యాచ్‌లో కెప్టెన్సీ కూడా నిర్వహణ



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత దేశవాళీ క్రికెట్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ రికార్డుల మోత మోగిస్తున్నాడు. తన అద్భుతమైన బ్యాటింగ్‌తో ఇప్పటికే పలుమార్లు వార్తల్లో నిలిచిన ఈ కుర్రాడు, తాజాగా మరోసారి చరిత్ర పుటల్లోకి ఎక్కాడు. బెంగళూరు వేదికగా సెంట్రల్ జోన్‌తో జరుగుతున్న దులీప్ ట్రోఫీ 2026 సెమీఫైనల్ మ్యాచ్‌లో ఈస్ట్ జోన్ తరఫున ఆడుతూ అరుదైన ఘనత సాధించాడు. కేవలం 15 ఏళ్ల 175 రోజుల వయసులో హాఫ్ సెంచరీ చేసి, 57 ఏళ్ల సుదీర్ఘ రికార్డును బద్దలుకొట్టాడు. ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన వైభవ్, ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. కేవలం 42 బంతుల్లోనే సిక్సర్ బాది తన అర్ధశతకాన్ని పూర్తి చేసుకున్నాడు. తద్వారా దులీప్ ట్రోఫీ చరిత్రలో అత్యంత పిన్న వయసులో హాఫ్ సెంచరీ చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఇంతకుముందు ఈ రికార్డు 1969లో లక్ష్మణ్ సింగ్ పేరిట ఉండేది. అప్పుడు ఆయన 16 ఏళ్ల 23 రోజుల వయసులో ఈ ఘనత సాధించారు. ఇప్పుడు వైభవ్ ఆ రికార్డును అధిగమించాడు. ఈ జాబితాలో పియూష్ చావ్లా (16 ఏళ్ల 307 రోజులు) మూడో స్థానంలో ఉన్నాడు.

**బ్యాటింగే కాదు, కెప్టెన్సీ కూడా..**

ఈ మ్యాచ్ తొలి రోజు ఆటలో వైభవ్ తన నాయకత్వ పటిమను కూడా ప్రదర్శించాడు. ఈస్ట్ జోన్ రెగ్యులర్ కెప్టెన్ ఇషాన్ కిషన్ కుడి చేతి మణికట్టుకు గాయం కావడంతో మైదానం వీడాల్సి వచ్చింది. ఆ సమయంలో సుమారు గంటపాటు వైభవ్ జట్టుకు తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించాడు.

**ఆల్‌రౌండ్ నైపుణ్యం**

క్వార్టర్‌ఫైనల్‌లో నార్త్ ఈస్ట్ జోన్‌పై బ్యాటింగ్‌లో విఫలమైనప్పటికీ, వైభవ్ తన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్‌తో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఆ మ్యాచ్‌లో కేవలం మూడు ఓవర్లు బౌలింగ్ చేసి 11 పరుగులిచ్చి రెండు కీలక వికెట్లు పడగొట్టాడు. తన బౌలింగ్ గురించి బీసీసీఐ పంచుకున్న వీడియోలో వైభవ్ మాట్లాడుతూ.. “ఏ బ్యాటర్‌ను అడిగినా బౌలింగ్ చేయడం కూడా ఆస్వాదిస్తారు. వికెట్లు పడని సమయంలో ఇషాన్ భయ్యా నన్ను 2-3 ఓవర్లు వేయమన్నారు. నాతో బౌలింగ్ చేయించడం కొంత రిస్క్ అని భావించారు, కానీ నేను వికెట్లు తీయగలనని అతనికి తెలియదు” అని నవ్వుతూ చెప్పాడు. “నాకు తక్కువ ఓవర్లే దొరుకుతాయని తెలుసు. అందుకే నా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చి, ఒకే స్పాట్‌లో బంతులు వేయడానికి ప్రయత్నించాను” అని తన ఆలోచనా విధానాన్ని వివరించాడు. మొత్తంగా బ్యాటింగ్, బౌలింగ్, కెప్టెన్సీతో వైభవ్ సూర్యవంశీ భారత క్రికెట్‌లో భవిష్యత్ తారగా ఎదుగుతున్నాడు.

# బెల్జియం చేతిలో ఓడిన భారత్.. హాకీ వరల్డ్ కప్‌లో ఎనిమిదో స్థానంతో సరి



**హైదరాబాద్ పెన్ పవర్:** హాకీ వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్‌లో భారత్ ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకుంది. శుక్రవారం వావ్రేలోని బెల్ఫియస్ హాకీ అరెనాలో జరిగిన హోరాహోరీ పోరులో ఆతిథ్య బెల్జియం జట్టు షూటౌట్‌లో 4--3 తేడాతో భారత్‌పై విజయం సాధించింది. నిర్ణీత సమయం ముగిసేసరికి ఇరు జట్లు 3--3తో సమంగా నిలవడంతో విజేతను తేల్చేందుకు షూటౌట్‌ను ఆశ్రయించాల్సి వచ్చింది. చివరి క్షణంలో భారత జట్టు సాధించిన అద్భుతమైన గోల్‌తో మ్యాచ్ షూటౌట్‌కు దారితీసింది. ఈ టోర్నమెంట్‌లో భారత జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ మొత్తం ఎనిమిది గోల్స్‌తో మెరిశాడు. అర్జెంటీనా ఆటగాడు డొమెనెతో కలిసి ఆయన టాప్ స్కోరర్ల జాబితాలో నిలిచాడు.

**ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్..**

శుక్రవారం నాటి పోరులో అభిషేక్ గోల్ కొట్టి భారత్‌కు శుభారంభం అందించాడు. మన్‌ప్రీత్ సింగ్ అందించిన పాస్‌ను అభిషేక్ షాట్‌తో బెల్జియం గోల్‌కీపర్ వాన్స్‌ను దాటించి గోల్ సాధించాడు. రెండో క్వార్టర్‌లో బెల్జియం వరుసగా 2 గోల్స్ చేసి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రొమాన్ డువెక్సాట్(22వ నిమిషం), హ్యూగో లాబోచరే (23వ నిమిషం) గోల్స్ చేసి ఆతిథ్య జట్టుకు 2-1 ఆధిక్యాన్ని అందించారు. ద్వితీయార్ధం ప్రారంభమైన వెంటనే భారత్ కౌంటర్ అటాక్ చేసింది.

హర్మన్‌ప్రీత్ పెనాల్టీ కార్నర్‌ను అద్భుతమైన డ్రాగ్-ఫ్లిక్‌తో గోల్‌గా మలచి స్కోరును 2---2తో సమం చేశాడు. నాలుగో క్వార్టర్‌లో బెల్జియం ఆటగాడు నికోలస్ డి కెర్పెల్ మరో గోల్ సాధించి స్కోర్‌ను 3-3కి చేర్చాడు. మ్యాచ్ ముగియడానికి 26 సెకన్లుండగా భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించింది. హర్మన్‌ప్రీత్ సింగ్ మరోసారి గోల్ కొట్టి స్కోరును 3-3తో సమం చేయడంతో మ్యాచ్ షూటౌట్‌కు దారితీసింది.

**షూటౌట్‌లో తలవంచిన భారత్..**

బెల్జియం తరఫున టామ్ బూన్, ఆర్థర్ డి స్లూవర్, అలెజాండ్రిక్ హెండ్రిక్స్, రొమాన్ డువెక్సాట్ గోల్స్ సాధించి తమ జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. ఈ ఓటమితో ప్రపంచ కప్‌లో భారత్ ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకోగా, ఆతిథ్య బెల్జియం ఏడో స్థానాన్ని కైవసం చేసుకుంది.

# 2027 వన్డే వరల్డ్ కప్ ప్లాన్‌లో తిలక్.. శ్రేయస్‌కు టెన్షన్





**హైదరాబాద్ పెన్ పవర్:** వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని టీమ్‌ఇండియా ఇప్పటి నుంచే జట్టు కూర్పుపై కసరత్తు చేస్తోంది. నంబర్-4లో కీలకంగా ఉన్న శ్రేయస్ అయ్యర్‌కు ప్రత్యామ్నాయంగా హైదరాబాద్ యువ బ్యాటర్ తిలక్ వర్మను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కొత్త కాంబినేషన్‌పై ఫోకస్ పెట్టినట్లు సమాచారం. దక్షిణాఫ్రికా బౌన్సీ పిచ్‌లపై శ్రేయస్ ప్రదర్శన, ఫిట్‌నెస్, ఫీల్డింగ్ అంశాలను మేనేజ్‌మెంట్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు టాప్-6లో లెఫ్ట్‌హ్యాండర్ లేకపోవడంతో తిలక్‌కు అదనపు అడ్వాంటేజ్ ఉంది. హార్దిక్ పాండ్యా, నితీశ్ కుమార్ రెడ్డి గాయాల నేపథ్యంలో తిలక్ తన ఆఫ్‌స్పిన్‌ను కూడా మెరుగుపరుచుకోవాలని టీమ్ మేనేజ్‌మెంట్ సూచించినట్లు సమాచారం. తిలక్ భారత్ తరఫున 59 టీ20లు, 5 వన్డేలు ఆడాడు. దేశవాళీ లిస్ట్-ఏలో 52 మ్యాచ్‌ల్లో 2,142 పరుగులు, 6 సెంచరీలతో 47.60 సగటు నమోదు చేశాడు. అక్టోబర్ న్యూజిలాండ్ వన్డే సిరీస్ నుంచే వరల్డ్‌కప్ ప్రణాళికలు అమలు చేసే అవకాశం ఉంది.



# వందల కోట్లు ఎందుకు దండగ? AI ‘రామాయణం’తో కన్నుల పండగ!

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) సాంకేతికత సినీ ప్రపంచంలో సరికొత్త విప్లవాన్ని తీసుకొస్తోంది. భారీ బడ్జెట్‌లతో ఏళ్ల తరబడి సినిమాలు తీసే విధానానికి ప్రత్యామ్నాయంగా (AI)సాయంతో రూపొందించిన ఫ్యాన్ మేడ్ విజువల్స్, సినిమాలు అద్భుతం అంటూ ప్రశంసలు అందుకుంటున్నాయి. ఇప్పుడు ఏకంగా ‘రామాయణం’ కాన్సెప్ట్ మూవీని తీర్చిదిద్దిన తీరు అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో విపరీతంగా ఆకట్టుకుంటోంది. ‘‘వందల కోట్లు ఎందుకు దండగ” అనేలా రూపుదిద్దుకున్న ఈ విజువల్స్ సినీ ప్రియులను ఆశ్చర్యపరుస్తున్నాయి. నితీష్ తివారీ లాంటి దర్శకులు ‘రామాయణం’ ప్రాజెక్ట్ కోసం ఏళ్ల తరబడి కష్టపడుతుంటే.. ఈ (AI) క్రియేటర్లు కేవలం కొన్ని గంటలు లేదా రోజుల్లోనే అత్యంత అద్భుతమైన విజువల్ గ్రాండియర్ దృశ్యాన్ని ఆవిష్కరించి బ్రిలియెన్సీని చాటుకున్నారు. ఆర్టిస్టులు, టెక్నీషియన్లు అంటూ వందల మందికి పేమెంట్లు ఇచ్చే పని లేకుండా పనైపోతోంది.రామాయణం ఏఐ టీజర్‌లో ముఖ్యంగా టాలీవుడ్ దిగ్గజ స్టార్ కాస్టింగ్ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. సినిమా ఆద్యంతం ప్రిన్స్ మహేష్ బాబు శ్రీరాముడి పాత్రలో కాంతివంతమైన-దివ్యమైన లుక్‌తో కనిపిస్తే... మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లక్ష్మణుడి పాత్రలో ఎంతో పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. ఇక లంకాధిపతి రావణాసురుడిగా మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ ని చూపించిన తీరు మెస్మరైజ్ చేస్తోంది. భయానక మాయావి అయిన రాక్షసుడిగా అతడి అభినయం, వైఖరి - గంభీరమైన స్ఫురద్రూపం ఈ టీజర్‌కే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. నితీష్ రామాయణం టీజర్‌తో యష్ కి వచ్చినంత పేరు ఇక్కడ ఎన్టీఆర్‌కి వచ్చింది.వీరితో పాటు సీతాదేవిగా కీర్తి సురేష్, ఊర్మిళగా శ్రీలీల, మండోదరిగా జాన్వీ కపూర్ తమ ప్రశాంతమైన, సౌందర్యవంతమైన రూపాలతో అలరించారు. ఇక దశరథ మహారాజు పాత్రలో నందమూరి బాలకృష్ణ రాజసంతో కూడిన గంభీరమైన లుక్‌లో కనిపించి టీజర్‌కు మరింత మైలేజ్ తెచ్చారు. ఈ నటీనటులందరినీ ఏఐ సాయంతో పర్ఫెక్ట్ రామాయణ పాత్రలుగా మలచిన తీరు వీక్షకులను మంత్రముగ్ధులను చేస్తోంది.ఈ కాన్సెప్ట్ టీజర్‌లో భావోద్వేగాలు, యుద్ధ సన్నివేశాలను ఎంతో గ్రాండ్‌గా డిజైన్ చేశారు. తండ్రి దశరథుడి వద్ద శ్రీరాముడు వీడ్కోలు తీసుకునే సన్నివేశాలు... వనవాసానికి ప్రయాణమయ్యే దృశ్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. అలాగే లంకలో రావణాసురుడి సన్నివేశాలతో పాటు వానర సేన, రాక్షస సేనల మధ్య సాగే భారీ యుద్ధ ఘట్టాలు, రామ్-లక్ష్మణుల వీరోచిత బాణప్రయోగాలు అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో డిజైన్ చేయబడ్డాయి.ఏలాంటి డైలాగులతో పని లేకుండా.. కేవలం ఒక శక్తివంతమైన థీమ్ మ్యూజిక్‌ను మాత్రమే ఉపయోగిస్తూ కథను నడిపించిన తీరు టీజర్ స్థాయిని పెంచింది. మాటలవసరం లేకుండా విజువల్స్, నేపథ్య సంగీతంతోనే రామాయణ కావ్యంలోని పవిత్రతను, ఘనతను ఆవిష్కరించడం విశేషం. భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సినిమా రంగాన్ని ఎంతటి అద్భుతమైన మలుపులు తిప్పబోతోందో చెప్పడానికి ఈ ఫ్యాన్ మేడ్ -రామాయణ- టీజర్ ఒక ఉదాహరణగా నిలిచింది.



**సినిమా నిర్మాణంలో సరికొత్త శకానికి నాంది:**

సినిమా నిర్మాణం అంటేనే భారీ బడ్జెట్లు, ఎండ్-లెస్ లొకేషన్ల వేట, కాస్ట్యూమ్స్, మేకప్, కారవాన్ల హడావుడి, స్టార్ ఆర్టిస్టుల కాల్షీట్ల సమస్యలు, ఖరీదైన టెక్నీషియన్లు , కెమెరా డిపార్ట్‌మెంట్లతో కూడిన సుదీర్ఘమైన షెడ్యూళ్లు. రోజులు తరబడి నటీనటుల కోసం ఎదురుచూడటం.. కోట్లాది రూపాయల ఖర్చుతో సెట్స్ వేయడం వంటివన్నీ సాంప్రదాయ సినిమా మేకింగ్‌లో భాగం. కానీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) అందుబాటులోకి వచ్చాక ఈ శ్రమ, సమయం , ఖర్చులన్నీ ఒక్కసారిగా తగ్గిపోయాయి. ఎటువంటి లైవ్ సెట్స్... హడావుడి లేకుండా కేవలం కంప్యూటర్ స్క్రీన్ ముందే అనుకున్న కాన్సెప్ట్‌ను అత్యున్నత దృశ్యకావ్యంగా మలచడం సాధ్యమవుతోంది.ప్రస్తుతం ఏఐ ప్రారంభ దశలోనే విజువల్స్.. నటీనటుల రూపాలు.. యుద్ధ ఘట్టాలను ఇంత అద్భుతంగా, సులువుగా ఆవిష్కరిస్తూ గొప్ప మ్యాజిక్ చేస్తోంది. కాన్సెప్ట్ టీజర్లు - గ్రాఫిక్స్ విషయంలో ఏఐ సాధిస్తున్న ఈ పురోగతిని చూస్తుంటే మునుముందు -ఆర్గానిక్ ఇంటెలిజెన్స్- (AI)లేదా మరింత అధునాతన ఏఐ సాంకేతికత వస్తే చలనచిత్ర రంగం ఏ స్థాయికి చేరుకుంటుందో ఊహించడం కూడా కష్టమే. భవిష్యత్తులో సాంకేతికత మరింత పరిణతి చెందితే.. భారీ బడ్జెట్ల అవసరం లేకుండా ప్రతీ ఒక్కరి ఆలోచనలు అత్యుత్తమ దృశ్యరూపాలుగా మారి సినిమా నిర్మాణంలో సరికొత్త శకానికి నాంది పలకడం ఖాయం. ఏఐ సినిమాలు చూడలేం అంటూనే గంటల తరబడి ఇప్పుడు కంప్యూటర్లలో యూత్ వాటిని వీక్షిస్తూనే ఉండటాన్ని గమనించాల్సి ఉంది.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com